జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 33 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి

**స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

**వాషింగ్టన్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు

మిగతా12లో..

## గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

**పుష్కరాల ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష**

**హైదాబాద్,ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

మిగతా 2లో..

## శాశ్వత శాంతి ఒప్పందం!?

- అమెరికా, ఇరాన్ మధ్య తొలి దశ చర్చలు
- ఇస్లామాబాద్‌లో త్వరలో భేటీకి రంగం సిద్ధం
- మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్తాన్




**వాషింగ్టన్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** పాకిస్థాన్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య తొలి దశ చర్చలకు రంగం సిద్ధమైంది. ఇస్లామాబాద్‌లో జరిగే ఈ భేటీలో ఇరుదేశాల నేతలు శాశ్వత శాంతి దిశగా చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో పాల్గొనే అమెరికా ప్రతినిధుల బృందానికి ఆదేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం వహించనున్నారు. ఈ చర్చలు ప్రధానంగా ఇరాన్ ప్రతిపాదించిన 10 అంశాల ప్రణాళిక ఆధారంగా జరగనున్నాయి. ఇరాన్‌పై ఆంక్షలు ఎత్తివేత, భవిష్యత్తులో ఇరాన్‌పై దాడులు జరగకుండా హామీ, హార్మూజ్ జలసంధిపై తమ నియంత్రణ

మిగతా 12లో..



## భావితరాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు

- ఎంపీలు ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలి
- 33 శాతం రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతివ్వాలి
- భారతదేశ జనాభాలో సగం మంది మహిళలే
- దేశ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించారు
- వారి సాధికారత కోసం నిరంతర ప్రయత్నాలు
- అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని మోదీ పిలుపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. విపక్షాలు బిల్లుకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు హాజరై ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని ప్రధాని మోదీ

మిగతా 12లో..

### జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు
## అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

**రాజకీయాల్లో నిఖార్సయిన నేత**

**జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కేటీఆర్**

**జగిత్యాలలో జీవన్‌తో కేటీఆర్ భేటీ**



**జగిత్యాల,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట

### కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం
## పనిచేస్తా

**కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం**

- 27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను
- మీడియాతో మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆవేదన
- రేవంత్ కన్నా.. కేసీఆర్ పాలనే బెటర్
- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కేసీఆర్
- తెలంగాణ ఏర్పాటు కేసీఆర్ వల్లనే సాకారమయ్యింది
- జాయతీయ స్థాయిలో బిజెపి.. రాష్ట్రంలో కేసీఆర్ బెటర్
- కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటన

**జగిత్యాల,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం

మిగతా 2లో..

### జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

**గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా**

**పొంగులేటిపై ఆరోపణలు కాదు.. దమ్ముంటే చర్చకు రావాలి**

**మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని

మిగతా 2లో..

### మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- భారీగా పోలింగ్ శాతం నమోదు
- అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు

మిగతా 2లో..



### ఇంటర్ ఫలితాల ప్రకటనపై దుష్ప్రచారాలు

**వదంతులు నమ్మవద్దన్న తెలంగాణ ఇంటర్ బోర్డు**

**హైదరాబాద్,ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.

మిగతా 2లో..

### వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

**కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్

మిగతా 12లో..

### పొంగులేటి కాదు..
## పొగరులేటి

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే.. హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం
- అవసరం లేని గొల్లపల్లి రిజర్వాయర్ ఎందుకు?
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతను ఎందుకు పూర్తి చేయలే
- సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు ప్రశ్న



**వనపర్తి,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్ధమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు!

ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷– నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పొంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు హోర్ముజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే హోర్ముజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమి లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

మొదటిపేజీ తరువాయి..

చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

### కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం
## పనిచేస్తా

మొదటిపేజీ తరువాయి..

వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు.

కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి



లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం: కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్న సీతక్క

మహబూబాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):
జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు గార్ల మండలం సీతంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారని విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కొనుగోలు కేంద్రాలపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో సీతక్క పర్యటించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు. వారి కోరిక మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మొక్కజొన్నలు ప్రైవేట్ దళారీలకు విక్రయించి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు మంత్రి సీతక్క వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,400 గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. ఒక్క ఎకరాకు 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు కాకుండా 50 క్వింటాలు పండించినా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఇబ్బంది పడకుండా పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

## సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి

మొదటిపేజీ తరువాయి..

అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్–అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉ ంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

## గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు



చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

## ఇంటర్ ఫలితాల ప్రకటనపై దుష్ప్రచారాలు

మొదటిపేజీ తరువాయి..

తాజాగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాన్ని తెలంగాణ విద్యాశాఖ ఖండించింది. ఈ ప్రచారం అసత్యం, అందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపింది. ఇంటర్ ఫలితాలు ప్రకటన నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే విడుదలవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. గతంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మొదటి వారంలో రిలీజ్ కాలేదన్న విషయం గుర్తు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ 'ఫ్యాక్ట్‌చెక్' విభాగం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. గతంలో ఇంటర్ ఫలితాలు విడుదలైన తేదీలు.. 2014 మే 3, 2015 – ఏప్రిల్ 22, 2016 – ఏప్రిల్ 22, 2017 – ఏప్రిల్ 16, 2018 – ఏప్రిల్ 13, 2019 –ఏప్రిల్ 18, 2020 – జూన్ 18 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2021–జూన్ 28 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2022 – జూన్ 28, 2023 – మే 9, 2024 – ఏప్రిల్ 24, 2025 –ఏప్రిల్ 22 ప్రకటించారు' అని పోస్ట్ చేశారు. ఇక జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర అంశాలను బట్టి ఫలితాల విడుదల అయ్యే తేదీలు ప్రతి ఏటా మారుతుంటాయి. అదే విధంగా, ఈ సంవత్సరం కూడా కొనసాగుతుంది. మూల్యాంకన సమయాన్ని బట్టి, ఫలితాల విడుదల ప్రకటన చేస్తారు. ఇంటర్మీడియట్ ఫలితాల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా విద్యాశాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరుతున్నాము. సామాజిక మాధ్యమాలలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలను నమ్మ వద్దని తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ పేర్కొంది.

# చేనేత కార్మిక వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం విడనాడాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- మంచిర్యాల పద్మశాలి సంఘ సమావేశంలో డిమాండ్



**మంచిర్యాల, 9, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** చేనేత కార్మిక వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడనాడాలని, ఎన్నికల సమయంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంచిర్యాలలో జరిగిన పద్మశాలి సంఘ సమావేశంలో డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించిందని ఆరోపించారు. నాయకులు మాట్లాడుతూ, గతంలో అమలు చేసిన పలు చేనేత సంక్షేమ పథకాలు నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న చేనేత కుటుంబాలకు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలు మరింత భారంగా మారాయని విమర్శించారు. 2026--27 విద్యా సంవత్సరానికి పాఠశాల యూనిఫార్మ్ తయారీకి కేటాయించిన 105.54 కోట్ల ఆర్డర్‌ను రద్దు చేయడం చేనేత వర్గాల్లో తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. అంతేకాకుండా సంక్షేమ శాఖల ద్వారా .200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్లు తయారీకి ఇప్పటివరకు ఆర్డర్లు ఇవ్వకపోవడం టెస్కోతో పాటు చేనేత కార్మికులకు పెద్ద దెబ్బగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత ఇప్పటివరకు సుమారు 36 మంది చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందు లతో ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, అలె నరేంద్ర, సిరిపురపు యాదయ్య వంటి నేతల త్యాగాలను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. రద్దు చేసిన 105.54 కోట్ల యూనిఫార్మ్ ఆర్డర్‌ను వెంటనే పునరుద్ధరించాలని, 200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీకి ఆర్డర్లు ఇవ్వాలని, "నేతన్నకు చేయూత" వంటి పథకాల ద్వారా నేరుగా నగదు సహాయం అందించాలని, ముడి సరుకులైన నూలు, రంగులను తక్కువ ధరకు అందించాలని, తక్కువ వడ్డీ రుణాలు, రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ కల్పించి ఆన్లైన్ విక్రయాలకు ప్రభుత్వ సహకారం అందించాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, చేనేత శాఖను జౌళి శాఖ నుండి వేరు చేయాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు "నేత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి", "చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి" అంటూ నినాదాలు చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో సామాజిక న్యాయం, రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు రుక్మ రావు, కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు రవి, శ్రీనివాస్, నారాయణ, సత్యనారాయణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం. ఎమ్మెల్యే బొజ్జు పటేల్



వేసవికాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా సర్పంచులు అధికారులతో కలిసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం రోజున మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జన్నారం మండల సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు ముదురుతున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడి దళిత కుండా సర్పంచులు అధికారులు జాగ్రత్తలు వహించాలని అవసరమున్న చోట బోర్ వెల్స్ మంజూరు చేస్తానని అన్నారు. ప్రతి గ్రామంలో చదువుకున్న యువతను గుర్తించి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ సభల్లో ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో ఉన్నవారే మంచి నాయకుడిగా, పెద్ద స్థాయికి ఎదుగుతారని ,కావున సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి,బిఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టాలని అన్నారు. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు కుదిరే వెంకట్,ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఆర్మ్‌డ్ పోలీస్ అధికారుల నివాస భవనాల నిర్మాణ పనులపై సీపీ పరిశీలన





**మంచిర్యాల, 9, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సాయుధ బలగాల అధికారుల, సిబ్బంది కోసం నిర్మిస్తున్న నూతన క్వార్టర్స్ భవనాల పనులు పూర్తికి చేరువలో ఉండగా, గురువారం సీపీ స్వయంగా పరిశీలించారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఈ భవనాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా సిద్ధం చేయాలని సీపీ ఆదేశించారు. ఎలాంటి లోపాలు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలని స్పష్టంచేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ఐలు శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు

- మత విధ్వంశాలు రెచ్చగొట్టే ఫేక్ ఫేస్బుక్ అకౌంట్ల డిలీట్
- సేఫ్ జోన్లో బైంసా పుకార్లు నమ్మరాదు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక




**ఖానాపూర్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో గత కొంతకాలంగా బైంసా పట్టణంలో కొంతమంది దుండగులు కావాలనితప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్లను సృష్టించి, మార్ఫ్ చేసిన వీడియోలు, మత విద్వేషాలకు దారితీసే పోస్టులు, రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందిందని ఇలాంటి పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రకటనలో హెచ్చరించారు ఈ ఘటనలను అత్యంత సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. ఇందులోభాగంగా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ఈ దర్యాప్తులో భాగంగా రెండు తప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి, ఫేస్ బుక్ అకౌంట్ లను తొలగించడం జరిగిందని అన్నారు .త్వరలోనే ఆ అకౌంట్లను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు. ప్రజలు ఎవరైనాసోషల్ మీడియాలో అనుమానాస్పద, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని సమాజ హితం దృశ్య ప్రజలు ఇలాంటి విధ్వంసం ఉద్రేకత పోస్టు సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు తప్పుడు ప్రచారాలను తప్పుడు వాట్సాప్ సోషల్ మీడియా ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ ఇతరత్రా పోస్టులు నమ్మకూడదని, శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఈ సందర్భంగా ప్రకటనలో ప్రజల్ని కోరుతున్నారు.

# కుమారి గ్రామంలో 'గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీ' ఏర్పాటు

- బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం - బాలల హక్కుల రక్షణకు అందరూ నడుం బిగించాలి : ఐసీడీఎస్





సూపర్వైజర్ మంజుల **నేరడిగొండ, ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ) ఆదేశాల మేరకు మండలంలోని కుమారి గ్రామంలో గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీ'ని గురువారం ఘనంగా ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల మరియు ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు గడ్డం.నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కుమారి గ్రామం 'బాల్య వివాహ రహిత గ్రామం'గా ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ పాలకవర్గాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తిని మునుముందు కూడా కొనసాగిస్తూ, గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని, బాలికల విద్యకు, ఆరోగ్యంకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కమిటీ ప్రధాన లక్ష్యాలు:గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడం. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం. బాలికల విద్య, పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ రవికాంత్, సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి, దత్త హరి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుకర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్, పోలీస్ అధికారి, మానవ హక్కుల సంస్థ సభ్యులు ఎన్.టి. రమణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తుడు కిషోర్ మరియు పెద్ద సంఖ్యలో బాలికలు, యువకులు పాల్గొని కమిటీ ఏర్పాటును విజయవంతం చేశారు.

# అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 9, (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమ నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఇఓ భోజన్న, డిఎంహెచ్వో రాజేందర్, జెడ్పీ సీఈవో శంకర్, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి స్థలం కేటాయించాలి

బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు మంచిర్యాల పట్టణంలో తగిన స్థలం కేటాయించాలని బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్‌కు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యకు వినతిపత్రాలు సమర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు బీసీ మహనీయుల విగ్రహాలను పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రతిష్ఠించేందుకు స్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పూలే విగ్రహంతో పాటు ఇతర మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠకు తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**సామాజిక సంస్కర్తగా పూలే సేవలు :** ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసి, అజ్ఞానమే అన్ని అనర్థాలకు మూలమని భావించి విద్య ద్వారానే మార్పు సాధ్యమని నమ్మి పాఠశాలలను స్థాపించారని గుర్తు చేశారు. బాలికల విద్యకు పునాది వేసిన మహానుభావుడిగా ఆయన నిలిచారన్నారు. కులవ్యవస్థ నిర్మూలన, అంటరానితనానికి వ్యతిరేక పోరాటం, స్త్రీ స్వేచ్ఛ కోసం చేసిన కృషి పూలేను గొప్ప సంఘ సంస్కర్తగా నిలబెట్టిందన్నారు. ఆయన చేసిన సేవలు భావితరాలకు తెలియాలంటే పట్టణ నడిబొడ్డున విగ్రహం ప్రతిష్ఠించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పలుమార్లు వినతులు ఇచ్చినా స్పందన లేదాశ్రీన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వైస్ చైర్మన్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు బీసీ మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠకు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో స్థలాలను మంజూరు చేసి, వారి జయంతి--వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని మేయర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నాయకులు కర్ణకంటి రవీందర్, మంచర్ల సదానందం, దుర్గం రాజేశం, ఎండి షఫీ, కలువల అంజన్న, అనంతుల మహేష్, రాజుగారి మహేష్, పల్లపు శీను, పొలిశెట్టి వినోద్ కుమార్, తాటిపాముల సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎయిడ్స్ అవగాహన-నివారణపై వాకథాన్ నిర్వహణ





**మంచిర్యాల, 9, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎంహెచ్ఓ) ఆధ్వర్యంలో, దిశ నిర్వహణలో స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్)లో గురువారం ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా "ఎయిడ్స్ అవగాహన, నివారణ ప్రచారం" ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక వాకథాన్ ను నిర్వహించారు. ఈ వాకథాన్ ద్వారా ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, సురక్షిత జీవనశైలిని అలవర్చు కోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. అనిత, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేదవ్యాస్ హాజరయ్యారు. అలాగే ఎయిడ్స్ మరియు కుష్ఠ వ్యాధి కార్యక్రమ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, తల్లి-శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ అరుణశ్రీ, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీమన్నారాయణ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుజాత పాల్గొన్నారు. ఇతర ప్రముఖులుగా సిహెచ్ఓ నామ్ దేవ్, ఉప మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ శ్రీనివాస్, ఆరోగ్య విద్యాధికారి శ్రీనివాస్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, దిశ సిపిఎం నీలిమ, డీఎండీఓ సంతోష్, ఐసిటిసి శ్రీనివాస్, నరేందర్, నర్మద తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, స్నేహ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పవన్, కీరవాణి, లింక్ వర్కర్స్ పథకం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో ఉపాధి హామీ పనుల ఆకస్మిక తనిఖీ

సమయపాలన పాటించాల్సిందే : ఎంపీడీవో శేఖర్



**నేరడిగొండ ఏప్రిల్ 09 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో శేఖర్, ఏపీవో వసంత్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఫీల్డ్ అసిస్టెంట్ డైరీని, కూలీల హాజరును క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల వద్ద కూలీలు మరియు సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఎంపీడీవో ఆదేశించారు. ఉపాధి హామీ నిబంధనల ప్రకారం పనులు జరగాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని బి.జి.ఎస్. గులాబ్‌కు సూచించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ వెంకట్రావు గ్రామ పంచాయతీ సిబ్బంది.మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, కూలీలకు అవసరమైన కనీస సదుపాయాలు (నీడ, తాగునీరు) కల్పించాలని సూచించారు.

# పరమ రహస్య గ్రంథ మహా ఊరేగింపు

బోత్రా గ్రామంలో భక్తసారాగం
అఖండ శివనామ మార్మోగింది



**బజార్ హత్నూర్, ఏప్రిల్ 09, (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని భోస్ర గ్రామంలో ఆధ్యాత్మిక ,భక్తిమయ వాతావరణంలో కొనసాగుతున్న అఖండ శివనామ సప్తాహం ఏడవ రోజున విశేష ఉత్సాహాన్ని గురువారం సంతరించుకుంది. ఈ సందర్భంగా పరమ రహస్య గ్రంథం యొక్క భవ్యమైన ఊరేగింపును అత్యంత ఘనంగా నిర్వహించారు, దీంతో మొత్తం గ్రామం "ఓం నమః శివాయ" నినాదాలతో మార్మోగిపోయింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి, యువక మండలి మరియు గ్రామస్థులు సంప్రదాయ వస్త్రధారణలో, తాళ-మృదంగాల నాదంతో, "హర హర మహాదేవ" నినాదాలతో భక్తి వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ఊరేగింపు అందరి దృష్టిని ఆకర్షించింది. సప్తాహం సందర్భంగా నిర్వహిస్తున్న శివకథ, భజన-కీర్తన మరియు ప్రవచన కార్యక్రమాల వల్ల గ్రామంలో భక్తి, శ్రద్ధ మరియు ఆధ్యాత్మికత యొక్క అద్భుత సమ్మేళనం కనిపిస్తోంది. శివ మహిమను వివరిస్తున్న కథలు, సంప్రదాయ భజన-కీర్తనలు మరియు ప్రేరణాత్మక ప్రవచనాల ద్వారా సమాజానికి సంస్కారం, ఐక్యత మరియు భక్తి సందేశం అందిస్తున్నారు. ఈ సప్తాహం కారణంగా గ్రామమంతా ఆనందం, శాంతి మరియు భక్తి వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణం, ప్రధాన వీధులు మరియు కార్యక్రమ స్థలాల్లో భక్తుల భారీ రద్దీ కనిపిస్తూ, మొత్తం ప్రాంతం భక్తిరసంలో మునిగిపోయింది.

# అంగన్వాడీల్లో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించాలి

- 9 నుంచి 23 వరకు సిడిపిఓ శ్రీలత వెల్లడి



**ఖానాపూర్ ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ పరిధిలోని ఖానాపూర్ కడెం మామడ పెంబి దస్తురాబాదు మండలాలకు చెందిన అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సిడిపిఓ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌నగర్‌లా పక్ష ఉత్సవాలు ప్రారంభించారు ఇందులో అందరివాడు టీచర్ విజయలక్ష్మి తన సెంటర్లోని పిల్లల హాజరు శాతంతో పాటు పౌష్టికాహారం ఇతరత్రా వాటిని సిడిపిఓకు వివరించారు ఇందులో పిల్లల బరువు ఎత్తు లతో పాటు తల్లి పిల్లల ఆరోగ్యం పౌష్టికాహారం పై వివరించాలని అన్నారు ఈనెల 9 నుండి 23వ తేదీ వరకుతుచా తప్పకుండా ప్రతి అంగన్వాడిలో టీచర్లు సమావేశాలు నిర్వహించి బాలింతలు చులింతలు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.

## ఎయిడ్స్ నివారణకు ప్రజల్లో అవగాహన అవసరం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎయిడ్స్ నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా కలెక్టర్ ఎయిడ్స్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు సాగిన ఈర్యాలీలోఅతిథులు,వైద్యాధికారులు, నర్సింగ్,మెడికల్ కళాశాలల విద్యార్థులు ఎయిడ్స్ నిర్మూలనపై సందేశాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ,నినాదాలు చేస్తూ



ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఎయిడ్స్ అనేది హెచ్ఐవి వైరస్ వల్ల సంక్రమించే వ్యాధి అని,ఇది శరీరంలోని రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుందని తెలిపారు.అసురక్షిత లైంగిక సంబంధాలు, ఎయిడ్స్ బాధితులకు ఉపయోగించిన సూదులను మళ్లీ ఉపయోగించడం,స్క్రీనింగ్ చేయని రక్త మార్పిడి వంటి కారణాల వల్ల ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని చెప్పారు.తీవ్రమైన బరువు తగ్గడం,చర్మంపై గాయాలు,దీర్ఘకాలిక విరేచనాలు,జ్వరం,వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఎయిడ్స్ బాధితులు ఏఆర్టీ చికిత్స తీసుకోవడం ద్వారా వైరస్‌ను నియంత్రించవచ్చని,అలాగే సానుకూల జీవనశైలి,పోషకాహారం తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు.అనంతరం ఎయిడ్స్ నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర,ప్రోగ్రాం అధికారి రాజు,ఇతర వైద్యాధికారులు,వైద్య సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## “తెలంగాణను దోచి కేరళలో కథలు చెప్పే కాంగ్రెస్ పార్టీ అబద్ధాల రాజకీయాలకు చెక్ వేయాలి!”

: మాజీ మంత్రి వీరసనోళ్ల శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో) కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ఆరు



గ్యారెంటీల అమలు జరగకపోయినా, కేరళలో మాత్రం అన్ని హామీలు నెరవేర్చామని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కేరళలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, తెలంగాణను ఎలా లూటీ చేశారో చెప్పడానికి వెళ్లారా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో జరిగిన అక్రమాలు, కబ్జాలు, సెటిల్మెంట్ల గురించి వివరించకుండా మోసపూరిత ప్రచారం చేయడం దారుణమని విమర్శించారు.

కేరళ ముఖ్యమంత్రి విజయన్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదని, ఆయనను స్వాతంత్ర్య సమరయోధుడిగా గౌరవించాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌కు కూడా తగిన గౌరవం ఇవ్వకుండా మాట్లాడటం కాంగ్రెస్ సంస్కృతిని చూపుతుందన్నారు. దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన కేరళ ప్రజలు చాలా అవగాహన కలిగినవారని, ఇలాంటి అబద్ధపు ప్రచారాలను వారు నమ్మరని ఆయన అన్నారు. తెలంగాణలో దోచుకున్న సంపదను ఢిల్లీకి, ఇతర ఎన్నికల రాష్ట్రాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మోడల్ పేరుతో కేరళను కూడా ఆర్థికంగా దివాళా తీయించే పరిస్థితి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి హాల్లో భూ భారతి పెండింగ్ అప్లికేషన్లు, సాదా బైనామా దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి పెండింగ్ ఫైల్స్‌ను తక్షణమే క్లియర్ చేసి, కలెక్టర్ లాగిన్‌కు పంపడంతో పాటు వాటి ఫిజికల్ ఫైల్స్ కూడా సమర్పించాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను జీఓ 76, 77 ప్రకారం నిబంధనల మేరకు పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ భూములకు ప్రతి మండలంలో తహసీల్దార్లు ప్రత్యేక జాబితా సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే త్వరలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని సీఎంఎంఎస్ లాగిన్‌లో హెచ్ఎల్‌బీలు (హౌస్ లిస్టింగ్ బ్లాక్స్) సృష్టించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని చెప్పారు. చిన్న గ్రామాలను గుర్తించి వేగంగా హెచ్ఎల్‌బీలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి): జిల్లాలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి,పిల్లల సంక్షేమం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను







ఆదేశించారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్వాడీ కార్యక్రమాల అమలు,పిల్లల సంక్షేమం,పోషకాహారం,బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని,ప్రతి సిబ్బంది తమ బాధ్యతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు.పోషకాహార లోపంతో ఉన్న సామ్,మామ్ పిల్లలను ముందుగానే గుర్తించి వారికి ప్రత్యేక పోషకాహార సేవలు అందిస్తూ,వారి సంఖ్యను గణనీయంగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లల్లో మానసిక,శారీరక ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ,ఎదుగుదల లోపం ఉన్నవారికి పౌష్టికాహారం,అవసరమైన వైద్య సేవలు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వారు సురక్షితంగా ఇంటికి చేరేవరకు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ,బ్యాచ్ వారీగా సరైన విధంగా పంపిణీ చేయాలని,స్టాక్ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో శిశు,మాత మరణాల రేటును తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో తాగునీరు,పరిశుభ్రత,హ్యాండ్‌వాష్ అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాల నివారణకు అధికారులు,పంచాయతీ సెక్రటరీలు,ప్రజాప్రతినిధులు కలిసి గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌పై విస్తృత అవగాహన కల్పించి,సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించాలని ఆదేశించారు.అలాగే సఖి కేంద్రాల సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు.సఖి టీమ్,జిల్లా బాలల సంరక్షణ కమిటీతో సమన్వయం చేసుకుని గ్రామ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను సమయానికి తెరచి చిన్నారులకు సేవలను క్రమబద్ధంగా అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంక్షేమానికి ఉత్తమ విధానాలు అమలు చేసిన సిబ్బందిని గుర్తించి సత్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద,సీడీపీవోలు,సూపర్వైజర్ లు,అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాహస స్ఫూర్తి – క్రమశిక్షణకు పునాది : విద్యార్థుల్లో దేశభక్తి జ్యోతి వెలిగించిన అవగాహన కార్యక్రమం

మిడ్జిల్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ) సి ఆర్ పి ఎఫ్ సాహస దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మిడ్జిల్ హై స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్ ప్రాముఖ్యతతో పాటు క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెంపుపై ఈ కార్యక్రమంలో విశేషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు క్లబ్ సభ్యులు ప్రత్యేక ప్రజెంటేషన్లు అందించారు. దేశ భద్రతలో పోలీస్ శాఖ పాత్ర, సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది సాహసాలు, క్రమశిక్షణ, ధైర్యం వంటి అంశాలను వివరించి విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు సూచనలు చేశారు. అలాగే రోజువారీ వ్యాయామం మరియు క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్లాస్ మేట్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, దేశభక్తి అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దేశ రక్షణలో పోలీస్ శాఖ మరియు సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక దారుఢ్యం ద్వారా ఆరోగ్యం, ధైర్యం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని





ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో క్లాస్ మేట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం. విజయ్ కుమార్ గుప్తా, కోశాధికారి ఎండి జాంగిర్, కార్యవర్గ సభ్యులు జూలూరి యాదగిరి, బరిగల ఆదం, పూరి రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

## గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులకు పూర్తి సదుపాయాలు

- జిల్లా గ్రంథాలయ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

- త్వరలో గ్రంథాలయ నూతన అంతస్తు ప్రారంభం

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించి, భవనంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇటీవల నిర్మించిన మొదటి అంతస్తు పనులు, మరమ్మత్తులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల



ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చర్చించి, నూతన అంతస్తును త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని, ఉన్న సదుపాయాలను సమర్థంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిటీ స్కాన్ కేంద్రం పరిశీలన వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) నిధులతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని పరిశీలించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. స్కానింగ్ అనంతరం నివేదికలను సమయానికి అందించాలని, త్వరలోనే సిటీ స్కాన్ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు తేదీ నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## ఈనెల ఏప్రిల్ 12న రైల్వే లైన్ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో కొల్లాపూర్ గర్జన మహాధర్న ను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎంటీ ఫయాజ్ పిలుపు.

కొల్లాపూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జడ్చర్ల కొల్లాపూర్ నంద్యాల రైల్వే లైన్ల సాధన కోసం సిపిఐ తలపెట్టిన కొల్లాపూర్ గర్జన మహా ధర్నా కార్యక్రమాని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు స్వాతంత్రం చిందించిన తొలి నాళ్ళ నుంచి నేటి వరకు అనేక నాయకులు పార్టీలు ప్రభుత్వాలు జడ్చర్ల టు నంద్యాల కొల్లాపూర్ మీదుగా రైల్వే లైన్లు సాధిస్తాం తెస్తామని ప్రకటనలు చేస్తూ వచ్చారని అవి నేటికీ నెరవేరలేదని ఈరోజు గద్వాల మాచర్ల లైన్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం జడ్చర్ల కొల్లాపూర్ మీదిగా నంద్యాలకు వెళ్లే లైన్ కు మాత్రం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు ఇందుకు నిరసిస్తూనే కొల్లాపూర్ ప్రాంతానికి వరప్రసాదంగా మారనున్న రైల్వే లైన్ల సాధన కోసం సిపిఐ పోరాటం ప్రారంభిస్తుందని అందులో భాగంగానే ఏప్రిల్ 12వ తేదీన కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కొల్లాపూర్ గర్జన పేరుతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఫయాజ్ తెలిపారు ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ గారు ఇతర నాయకులు హాజరవుతున్నారని నేడిక్కడ



జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెప్పేటి విజయుడు ఆర్ ఇంద్ర కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు కోడేరు మండల కార్యదర్శి తప్పెట కిరణ్ కుమార్ పెద్దకొత్తపల్లి మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణా పెంట్లవెల్లి మండల సహాయ కార్యదర్శి నిరంజన్ నాయుడు మండల నాయకులు సంఘం కృష్ణ జంగం శివుడు చేపల శేఖర్ తదితరులతో కలిసి మాట్లాడారు ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

## నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి

- వర్షాకాలానికి ముందే మొక్కలు సిద్ధం చేయాలి – అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాబోయే వర్షాకాలానికి అవసరమైన మొక్కలను సమృద్ధిగా సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం ఘనపూర్ మండలం పరిధిలోని మల్క మియాన్ పల్లి గ్రామంలో వైకుంఠధామం, నర్సరీతో పాటు



ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఆయన జిల్లా పంచాయతీ అధికారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠధామంలో కల్పిస్తున్న వసతులను పరిశీలించినట్లు తెలిపారు. అక్కడ అంత్యక్రియలు కేవలం దహన విధానంలోనే నిర్వహించాలని, పూడ్చివేతలు చేయకూడదని సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలానికి సరిపడా మొక్కలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులపై మాట్లాడుతూ, కూలీలకు ఎండాకాలంలో పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. కూలీలకు కొలతల ప్రకారం సమయానికి వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మండల ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 10 వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ గారు వరిదేల. యు.పి.ఎస్. పాఠశాలను అంగన్వాడీ 18 సెంటర్ ని సందర్శించారు

కొల్లాపూర్ ఏప్రిల్ 9.ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో 10వ.వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వార్డులోని యు.పి.ఎస్. పాఠశాలను అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం 18వ. సెంటర్ ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా 10వ.వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్. ఉపద్యాయులతో అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం గురించి గర్భిణీ స్త్రీలకు ఇచ్చే బలామృతం పాలు గుడ్లు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు మేను ప్రకారం ఆహారం ఇవ్వాలని సూచించారు అంగన్వాడీ కేంద్రంలోని రికార్డును పరిశీలించారు. పాఠశాల భవనం మరియు అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ ని ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బోరెల్లి మహేష్ గారి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి వెంటనే టీచర్ నియమించ డానికి కృషి చేస్తామని తెలిపారు. యు. పి.ఎస్. వరిదేల పాఠశాల లో బడిబాట కార్యక్రమం ద్వారా పిలన్ని ప్రభుత్వ పాఠశాలలో అధికంగా చేర్పించే కార్యక్రమం చేపట్టాలని ఆ కార్యక్రమంలో తాను కూడా ప్రత్యక్షంగా పాల్గొంటానని సూచించారు.10వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ గారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి ప్రశ్న పత్రంలో ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. మన మంత్రి పేరు, రాష్ట్ర ముఖ్యమంత్రి వార్డు కౌన్సిలర్ పేరును అడిగి తెలుసుకున్నారు.



అనంతరం అంగన్వాడీ కెద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇచ్చే బలామృతంని మరియు గుడ్లను పంపిణీ చేసిన 10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వివరించారు.

కార్యక్రమంలో.ఉపద్యాయులు 10వ. వార్డు కాంగ్రెస్ నాయకులు షఫీ,అలీ,ఖాదర్,సలీం. తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల బాలికలకు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026–27 విద్యా సంవత్సరానికి పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ సంస్థలో మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికలు,నిరాశ్రయులు,చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థల్లో ఉన్న బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు మరియు దివ్యాంగ బాలికలు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.సంస్థలో సివిల్,ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్,కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్,సెమీకండక్టర్ టెక్నాలజీ,ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని వెల్లడించారు.ఈ సీట్లలో 70 శాతం అనాధ,నిరాశ్రయ బాలికలకు,3 శాతం దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు.అభ్యర్థులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు.దరఖాస్తుతో పాటు కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం,జిసంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్,టీసీ,అధ్యయన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల మెమోలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన పత్రాలతో కలిసి మే 25,2026 లోపు హైదరాబాద్‌లోని మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం , మధురానగర్,సారథి స్టూడియో సమీపంలో,యూసఫ్‌గూడ,అమీర్‌పేట్,



హైదరాబాద్–500038)కు పంపించాలని సూచించారు.మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఉచిత హెల్త్ క్యాంప్ విజయవంతం..

**– 19వ వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్..**





**పరకాల, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణంలోని 19వ వార్డులో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేశారు. అనంతరం కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచింది అన్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి, డాక్టర్ వంశీ రెడ్డి, డాక్టర్ జ్యోతి రాజకుమార్, ఎస్ రజిత, భాగ్యలక్ష్మి కల్పన భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు సౌందర్య, సుభద్ర, అంగన్వాడీ టీచర్లు విజయ, మల్లికాంబ, దుప్పటి రాజేష్, ఎండి షఫీ, వెల్తురు చిన్ని, నజీర్, రాహుల్, సురేష్, సాయి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే ప్రధానం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 12 వ తేదీ వరకు జరుగుతున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం జనగాం సబ్ జైలులో క్షయ, హెచ్ఐవి, హైపటైటిస్, కంటి, ఎక్సరె పరీక్షలను, జనరల్ మెడిసిన్, చర్మ సంబంధ సమస్యలపై 23 మంది ఖైదీలకు పరీక్షలు నిర్వహించారు. ఖైదీల కోసం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా పర్యవేక్షించి, వారికి నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు, ఔషధాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మెడికల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు హెల్త్ క్యాంప్‌లో తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలన్నారు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జ్వరము, దగ్గు, శ్వాసకోశ సమస్యలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. కే మల్లిఖార్జున్ రావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా అశోక్, డా కమలహాసన్, జైలు అధికారులు ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

## రాజుపేట,గార్లగడ్డ తండాలో మట్టి అక్రమ రవాణా

**– అధికారుల నిర్లక్ష్యంపై గ్రామ ప్రజల ఆందోళన**



**నర్సంపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని గార్లగడ్డ తండాలో ఉన్న కెనాల్ కాల్వలో నుండి గత కొన్ని రోజులుగా మట్టి అక్రమంగా రవాణా జరుగుతుంది. ఈ సందర్భంగా రాజపేట గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ అఖిల మాట్లాడుతూ ఉదయం గార్ల గడ్డ తండాలో అక్రమ మట్టి దందా చేస్తున్న వ్యక్తుల పై తండా వాసులు నిర్బంధించడం జరిగింది, పలుమార్లు అధికారులను సంప్రదించిన పాటించుకొని అధికార యంత్రాంగం,వాస్తవంగా మట్టి మన తండా నుండి బయటికి తరలించటం పిసా చట్టం ప్రకారం నేరం 1/70 యాక్ట్ ప్రకారం ఏజెన్సీ ఏరియాకు సంబందించిన ఏ ఒక్క వస్తువును ఏజెన్సీ గ్రామ పంచాయతీ, ప్రజల ఆమోదం లేకుండా ముట్టుకోవడం, తరలించటం తప్పు ఒక వేల తప్పుడు పర్మిషన్ ఉన్న వర్తించదు అన్ని తెలిసి కూడా అక్రమ రావణకు అధికారులు సపోర్ట్ చేస్తున్నారు, అధికారుల వైపల్యం, మట్టి మ్యాపియా దంధను చూసి చూసి తట్టుకోలేక గిరిజన ప్రజలు, యువకులు, మహిళలు, అడ్డుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా,ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మరింత విషమించిందని వారన్నారు. ఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ బానోత్ అఖిల టిప్పర్ ను తమ ఆధీనంలో ఉంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి వార్డు సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాంజీ గోండ్ 166వ వర్ధంతి వేడుకలు



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి :** ఆదివాసి తొలి తరం పోరాట యోధుడు మర్సుకోల రాంజీ గోండ్ 166వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మన్యసీమ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ, ఆదివాసి పోరాట యోధులను ప్రతి గూడెం, గ్రామంలో ఉత్సవాలుగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్, నిజాం పాలనలకు వ్యతిరేకంగా రాంజీ గోండ్ చేసిన పోరాటాలను గుర్తుచేసి, ఆయనతో పాటు వేలాది మంది అమరులైన త్యాగాలను వివరించారు. రాంజీ గోండ్ సేవలను ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి పోరాట యోధుల త్యాగాల ఫలితంగానే నేటి హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు, స్వేచ్ఛలు లభించాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ వారి స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు, అస్తిత్వం, మనుగడ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, జిల్లా అధ్యక్షులు ఈసం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, పున్నెం రాములు, చాద హరిబాబు, తాటి సునీల్, దళిత సంఘం నాయకులు పరిక శ్రీను, సురేందర్, మహిళా నాయకులు తోలేం సౌమ్య, ఇరప అరుణ, చుంచు వెంకటరమణ, అలాగే మండల నాయకులు జబ్బ నరేష్, కొమరం రవి, పూనెం నరసింహారావు, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై విస్తృత అవగాహన కల్పించాలి







**• హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..**

**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** హెచ్ఐవి గురించి ప్రజలలో అవగాహన ఉన్నప్పటికీ ఇంకా విస్తృతమైన అవగాహన పెంచడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో బాగంగా హెచ్ఐవి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. హెచ్ఐవి గురించి ఇంకా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు ,స్వచ్ఛంద సంస్థలు ముందు వరుసలో ఉండి హెచ్ఐవి నియంత్రణకు కృషి చేస్తున్నారని, వారు నిత్యం ప్రజల్లో ఉంటారని ప్రజలతో ఉన్న సాన్నిహిత్యంతో అవగాహన, నిర్ధారణ పరీక్షలు చికిత్స విధానం గురించి ప్రజలకు వివరించాలన్నారు. హెచ్ఐవి గురించి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల కృషిని కలెక్టర్ అభినందించారు. వైద్యరంగంలో ఇప్పటికే చాలా పురోగతి ఉందని హెచ్ఐవి విషయంలో కూడా గర్భిణీ నుండి పిల్లలకు రాకుండా నివారించడానికి కూడా మంచి వైద్యం అందుబాటులో ఉందని, ట్రాన్స్ జెండర్లు, వలస కార్మికులు, ఇతర హై రిస్క్ గ్రూపులకు చెందిన వారికి ఈరోజు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితమైన జీవన విధానంతో హెచ్ఐవి నివారణ సాధ్యమని అన్నారు. హెచ్ఐవి బారీనపడిన వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ రుబీనా, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, కమలాకర్, డెమో వి.అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్, ఓ.చంద్రశేఖర్, మాధవ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఏఆర్టి, ఐసిటిసి, డిఎస్ ఆర్టిసి ఎస్ఎస్కె సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## వాణిజ్య గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదు..






**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..**

**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి) :** పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జి), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్జి) వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మేఘా పైప్ లైన్ న్యాచురల్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టనున్న గ్యాస్ సరఫరాకు సంబంధించి పౌర సరఫరాలు, పోలీస్, పరిశ్రమలు, ఆర్ అండ్ బీ, విద్యుత్, పంచాయతీ, ఇతర శాఖలతో పాటు మేఘా గ్యాస్ ప్రతినిధులతో జిల్లా స్థాయి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) విస్తరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ లో భాగంగా గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ)లను సరఫరా చేసేందుకు పైప్ లైన్ల ద్వారా చేపట్టే ప్రక్రియ గురించి మేఘా గ్యాస్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. ఎక్కడెక్కడ మేఘా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) గ్యాస్ సరఫరా అవుతుంది, జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని రిజిస్ట్రేషన్స్ అయ్యాయని, గ్యాస్ సబ్సిడీ గురించిన వివరాలను గ్యాస్ సంస్థ ప్రతినిధి అవినాష్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. వివిధ శాఖలకు సంబంధించి అనుమతుల కోసం నోడల్ అధికారిగా పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్ వ్యవరిస్తారని అన్నారు. ఈ గ్యాస్ వినియోగానికి దరఖాస్తు చేసే విధానాన్ని ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఎలా దరఖాస్తు చేయాలో సంబంధిత పోర్టల్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. తక్కువ ధర, సురక్షిత సదుపాయాలు కల్పిస్తునందున ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. సిటి పరిధిలో గ్యాస్ కొరత నుండి సరియైన సదుపాయాలు కల్పించడం మొదలగు విషయాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, మేఘా గ్యాస్ సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ అవినాష్, డీసీఎస్వో వాజిద్ అలీ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, జీఎం నవీన్ కుమార్, డీపీవో లక్ష్మీ రమాకాంత్, పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మా రామ్, ఇతర శాఖల అధికారులు, మేఘా గ్యాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అంగన్వాడీ సేవలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం

**అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** ప్రతి కుటుంబానికి అంగన్వాడీ సేవలను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి, చిత్తశుద్ధితో పని చేయాలని, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను సాంకేతికతతో మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని చెప్పారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా డేటా ఎంట్రీ, హాజరు నమోదు, పోషకాహార వివరాలు, ఆరోగ్య సమాచారాన్ని సరైన విధంగా పారదర్శకంగా నమోదు చేయాలని, దీని వల్ల సేవల పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు ఈ ఫోన్లను సమర్థవంతంగా వినియోగించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో చేరేలా కృషి చేయాలని సూచించారు. అలాగే, పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి లబ్ధిదారునికి సేవలు అందేలా చూడాలని ఆదేశించారు.

ఏ సమస్య ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావా లన్నారు. అదే విధంగా ఈ స్మార్ట్ ఫోన్లను సరిగా ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల కోసం ప్రభుత్వ భవనాల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రైవేట్ భవనాల వినియోగాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని, వారంలోగా అందుకు సంబంధించిన అంచనాల నివేదికను తమకు సమర్పించాలని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ బెన్ షలోమ్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో మెరుగైన సేవలు అందించే దిశగా టెక్నాలజీని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని, లబ్ధిదారుల వివరాలను క్లుప్తంగా ఆయా యాప్ లలో నమోదు చేయాలని సూచించారు. తదనంతరం జిల్లాకు సంబంధించి సెక్టార్ ల వారీగా అంగన్వాడీ టీచర్లు, బ్లాక్ కో–ఆర్డినేటర్ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు వారు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కోదండరాములు, సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, మిషన్ శక్తి కో–ఆర్డినేటర్ శారద, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లతో ప్రజలకు అంగన్వాడి సేవలు..






**పరకాల, ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, దామెర, ఆత్మకూరు, నడి కూడా మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా అంగన్వాడి సేవలు అందుతాయని అన్నారు.పరకాల ప్రాజెక్ట్ పరిధిలో 165 మందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశామన్నారు. ఐసిడిఎస్ ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 0–6 సంవత్సరాల పిల్లలకు,6 రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గర్భిణీలు, బాలింతల చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుంది అన్నారు.

## దామెర బండ్ పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తాం..

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..**



**పరకాల, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణ కేంద్రంలో రూ. 3.14 కోట్లతో చేపట్టనున్న దామెర బండ్ పునరుద్ధరణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

దామెర బండ్‌ను ఆధునికంగా బ్యూటిఫికేషన్ చేసి ప్రజలకు ఆకర్షణీయ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో చెరువును అభివృద్ధి చేస్తామని, అలాగే చెరువు చుట్టూ రింగ్ బండ్ ఏర్పాటు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక పరకాల పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

## హిందూ సమ్మేళన జాగరణ సమితికి సహకరిస్తా...



**పరకాల, ఏప్రిల్ 09, (ప్రజాజ్యోతి) :** పరకాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు హిందూ సమ్మేళన జాగరణ సమితి ఆధ్వర్యంలో సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్, సమితి అధ్యక్షులు కొలుగూరి రాజేశ్వరరావు సహ అధ్యక్షుడు మాడుగుల పాపిరెడ్డి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ సమితి కోశాధికారి తిప్పర్తి యుగేందర్ చారి, సమితి సభ్యులందరూ కలిసి ఈనెల 28న నిర్వహించే హిందూ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని గౌరవంగా కలిసి హిందూ సమ్మేళనానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూ హిందూ సమ్మేళనానికి రావలసిందిగా కోరినట్లు తెలియచేశారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనానికి తన వంతు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి**




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోలి భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ఎయిడ్స్ నివారణపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే కళాజాత ద్వారా పాటలు ఆలపించి, అవగాహన కల్పిస్తూ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా 2040 ఎయిడ్స్ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం 1342 మంది బాధితులకు జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ఆసుపత్రిలో గల ఏఆర్టీ కేంద్రంలో అవసరమైన చికిత్స అందిస్తున్నామన్నారు. జనగామ, ఘనపూర్ స్టేషన్ లలో ఐసీటీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డా. అశోక్, ప్రోగ్రామ్ అధికారి ఎన్టీఈపీ, డా. కమల్ హాసన్, డా. శ్రీతేజ, ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారులు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, ట్రాన్స్జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రతినెలా 2సార్లు వైద్య శిభిరం ఏర్పాటు కౌన్సిలర్ షబానా అయూబ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 43వ, వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ కోరారు.గురువారం వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ డాక్టర్లు వార్డులోని సుమారు 145



మందికి షుగర్, బీపీ, జ్వరం, ఒళ్ళు నొప్పులు, ఇతర అనారోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. అందరికీ ఉచితంగా మందులను అందజేశారు. వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ సహకారంతో ప్రతి నెల రెండు సార్లు వార్డులో ఉచిత వైద్య శిబిరంనిర్వహించనున్నట్లు డాక్టర్ జానకి రాములు తెలిపారు. ఇలాంటి వైద్య సేవలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం శోభారాణి, ఆశ వర్కర్ వసంత, వార్డు పెద్దలు వాసా శివ,చిలుక విజయ్, ఫక్రోద్దీన్ జంగయ్య, హాసన్, సురేష్, ప్రదీప్, పద్మ, అలివేలు, అరిఫా, షబానా, సమీన్ , నాగమణి, పర్వీన్ బేగం, సాజిద బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

### విజేతలకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు పంపిణీ చేసిన కోదాడ డీఎస్పీ

కోదాడ టౌన్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి): కోదాడ,జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడ శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల



ఆవరణలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కోదాడ డీఎస్పీ ఆర్. శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శారీరక దృఢత్వం కోసం వ్యాయామంపై దృష్టి సారించాలని, ప్రస్తుత కాలంలో సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన అంకతి రాణా కార్తికేయ, సహస్ర, కే. వర్షిత్, ఎం. దర్శిత్ చౌదరిలకు మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్‌లను, అలాగే ఆరు సాయి భరద్వాజ్, ఎం. ప్రవీణ్య, వి. పూర్ణేష్, వి. మేఘనలకు రెండో బహుమతిగా ట్యాబ్‌లను డీఎస్పీ అందజేశారు. వీరితో పాటు ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులకు మెమెంటోలు ప్రధానం చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ గోపాలస్వామి, వీరారెడ్డి, ప్రవీణ్ కుమార్, కోఆర్డినేటర్ వెంకట్, వివిధ విభాగాల డీన్లు, ఇంచార్జీలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల కి సుల్తాన్ చందు ట్రస్టు విరాళం

ఆలేరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయ శాఖ చొరవతో ప్రముఖ ప్రచురణ సంస్థ సుల్తాన్ చందు వారు 2,67,271 లవ్ వీడియో కలిగిన పుస్తకాలు గురువారం వీరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం వివిధ




సబ్జెక్టుల్లో రిఫరెన్స్ గా పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా ఉపయోగించే 1380 పుస్తకాలను ఎంపిక చేసి కళాశాల గ్రంథాలయానికి తెప్పించడానికి కృషి చేసిన గ్రంథాలయ అధికారి జ్యోతిని అభినందించారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పుస్తకాల ద్వారా పెంపొందించుకోవడానికి సహకారం అందించిన సుల్తాన్ చందు ట్రస్ట్ కు ప్రిన్సిపాల్ విద్యార్థులు అధ్యాపకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే సామెల్

### ప్రజల మనసు గెలుచుకున్న ప్రజా పాలన: రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

### గోదాముల నిర్మాణంతో రైతులకు మేలు

### వెలుగుపల్లి లో గిడ్డంగుల నిర్మాణానికి శ్రీకారం

### రూ.15 కోట్లతో నిర్మించనున్న గోదాములకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సామెల్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి

### తుంగతుర్తి ప్రాంత రైతుల నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు

తుంగతుర్తి, ఏప్రిల్ 9,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తూ ముందుకు సాగుతోందనీ ఎమ్మెల్యే మందుల సామెల్ , ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో మల్లన్న గుట్ట వద్ద 15 కోట్లతో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోదాములకు గురువారం ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తో కలిసి ఎమ్మెల్యే సామెల్ ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసమే గోదాములు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజల



సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని అవలంబిస్తూ పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రైతులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా రైతు సంక్షేమాన్ని బలోపేతం



చేస్తోందన్నారు.విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపడుతోందనీ తెలిపారు.ప్రజలే మా ప్రభుత్వానికి బలం అని వారి సంక్షేమం, అభివృద్ధే మా లక్ష్యం అన్నారు.ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,తహసిల్దార్ దయానందం,ఎంపీడీవో శేష్ కుమార్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రామ సర్పంచ్ సోలిపురం అశ్విని, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు యోగానంద చారి, రేగటి రవి,గిడ్డంగుల సంస్థ డి.ఈ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు,వెలుగుపల్లి గ్రామ కార్యదర్శి రఘు,కాంగ్రెస్ పార్టీ యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### ప్రజల దాహాన్ని తీర్చడం అభినందనీయం :జెన్కో ఎస్ఈ రఘురాం

నాగార్జునసాగర్,ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు



ప్రత్యేక భద్రతా దళం,మరియు జెన్కో ప్రత్యేక భద్రతా దళం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలో గల జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం పక్కన చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జెన్కో ఎస్ఈ రఘురాం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఈ రఘురాం మాట్లాడుతూ ఎస్పీఎఫ్ దళాలు కేవలం భద్రతకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం హర్షణీయమని పేర్కొన్నారు గతంలో నిర్వహించిన,రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవరావుల నుంచి ప్రశంసలు అందుకుందని గుర్తు చేశారు.ప్రస్తుత ఎండల దృష్ట్యా సామాన్య ప్రజలకు,బాటసారులకు అందుబాటులో ఉండేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు సాగర్ డ్యాం ఆర్ఐ





శ్రీనివాసరావు,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ సిబ్బంది మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి: యాస ఇంద్రారెడ్డి

ఆత్మకూర్ ఎం మార్చ్ 9 (ప్రజా జ్యోతి): ఆత్మకూర్ మండల పరిధిలోని అన్నీ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను ఆయన అభ్యర్థించారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను



దళారుల చేతిలో మోసపోకుండా కాపాడాలంటే ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. అలాగే రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు తగిన సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి కనీస వసతులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బడి బాట కార్యక్రమం ఘనంగా ప్రారంభం

### ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచాలని పిలుపు

ఆత్మకూర్ ఎం మార్చ్ 9 (ప్రజా జ్యోతి): ఆత్మకూర్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. గ్రామంలో విద్యా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని అవసరమైన వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మంచి బోధన అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. అలాగే ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం



అందిస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహాదేవ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, గ్రామ కార్యదర్శి శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, బిల్ కలెక్టర్ సుదర్శన్, కారోబార్ కిష్టయ్య, మల్గా క్రాంతి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మునగాల మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన మండల కమిటీ ఎన్నిక

మునగాల, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మునగాల మండల నూతన కమిటీని జిల్లా



పొలిటికల్ కన్వీనర్ బద్దంరాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి,మునగాల మండల అధ్యక్షుడు వసంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మునగాల మండల టౌన్ అధ్యక్షుడిగా వేట అశోక్, మండల ఉపాధ్యక్షుడిగా గడ్డం వినోద్, జనరల్ సెక్రెటరీ చిర్ర వివేక్, జాయింట్ సెక్రెటరీ చిర్ర ప్రవీణ్, ట్రెజరర్ మహేందర్ వీరిని మండల నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. మునగాల మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తున్న కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మండల కమిటీ ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా మండల కమిటీకి పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 అధ్యక్షుడు డాక్టర్ నవీన్ తేజ ఆదేశాల మేరకు ఆయా మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మునగాల నూతన మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మునగాల మండలంలో ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు. అనంతరం జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజీలను మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు.

## బాలిక పై యువకుడి అసభ్య ప్రవర్తన

### ఫోక్సో కేసు నమోదు

మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ): తల్లితో ఉన్నపరిచయాన్ని ఆసరా చేసుకుని ఆమె 9 ఏళ్ల కూతురిపై అసభ్యంగా ప్రవర్తించాడంటూ యువకుడి పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మిర్యాలగూడ లో వెలుగు చూసింది. డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శ్రీశైలం ప్రాంతానికి చెందిన మహిళ ఒకరు మిర్యాలగూడ ప్రాంతానికి వచ్చి ఆసుపత్రి లో స్టాఫ్ నర్సు గా పని చేస్తూ పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉంటుంది. అదే ప్రాంతానికి చెందిన నవీన్ అనే యువకుడు సదరు మహిళతో పరిచయం పెంచుకున్నాడు. ఆ పరిచయం తో కొద్ది రోజుల క్రితం మహిళ లేని సమయంలో వారి ఇంటికి వెళ్లి న యువకుడు ఆమె తొమ్మిది సంవత్సరాల వయసున్న కూతురు తో అసభ్యంగాప్రవర్తించాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయాడు. విషయం తెలుసుకున్న సదరు మహిళ తన కూతురుకు జరిగిన అవమానంపై రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడి పై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులు పట్ల కుటుంబ సభ్యులకు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## 50 కిలోల బియ్యం పంపిణీ

ఆలేరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు



గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తన్నీరు నర్సింలు దశదినకర్మకు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తమ్మలి ఆశయ, గ్రామ ఉపసర్పంచ్ బాలా స్టార్విన్ , వార్డు సభ్యులు దూడల నరేష్, పాల సంఘం చైర్మన్ నరసింహ, బీసీ సెల్ అధ్యక్షులు బండి నరేందర్, సోషల్ మీడియా కో కన్వీనర్ బండి రాజు తదితరులు పాల్గొన్నారు

# దాహంతో అలమటిస్తున్న మూగజీవాలు

– మనమే నీరందించి ప్రాణాలు కాపాడుదాం!




**మెండోరా:ఏప్రిల్ /09 (ప్రజా జ్యోతి):** వేసవికాలం తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పక్షులు, జంతువులు తీవ్ర దాహంతో అలమటిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో నీటి వనరులు ఎండిపోవడంతో మూగజీవాలు నీటి కోసం ఎండలో తిరుగుతూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ప్రత్యేకంగా పిచ్చుకలు, కాకులు, పావురాలు వంటి పక్షులు తాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతుండగా, కుక్కలు, ఆవులు వంటి జంతువులు కూడా నీటి కోసం తిరుగుతూ అలసిపోతున్నాయి. గతంలో ఇళ్ల ముందు ఉండే మట్టికుండలు, నీటి పాత్రలు ఇప్పుడు కనిపించకపోవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలు ముందుకు వచ్చి తమ ఇళ్ల ముందు, చెట్ల కింద చిన్న పాత్రల్లో నీటిని ఏర్పాటు చేస్తే పక్షులు, జంతువుల ప్రాణాలు కాపాడినట్లవుతుందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ రోజూ నీటిని నింపుతూ బాధ్యతగా వ్యవహరిస్తే అనేక మూగజీవాలకు ఉపశమనం కలుగుతుంది.ఇప్పటికే పలుచోట్ల స్థానికులు స్వచ్ఛందంగా స్పందిస్తూ తమ తమ ఇళ్ల వద్ద డబ్బాల్లో గాని, మట్టికుండల్లో గాని నీటిని నింపి పక్షులు, జంతువులకు అందిస్తున్నారు. ఒకరికొకరు తెలియజేస్తూ "ప్రతి ఇంటి ముందూ ఒక నీటి పాత్ర ఉండాలి" అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సకల ప్రాణకోటి జీవులను కాపాడాలని, చిన్న నీటి పాత్రతోనే ఎన్నో ప్రాణాలకు జీవం ఇవ్వవచ్చని అవగాహన కల్పిస్తున్నారు. ఈ చిన్న ప్రయత్నం పెద్ద మార్పుకు దారితీస్తుందని స్థానికులు చెబుతున్నారు. 'మానవత్వం అంటే మనుషులకే కాదు… మూగజీవాల పట్ల చూపే కరుణలో కూడా ఉంది" అనే భావనతో ప్రతి ఇంటి ముందూ నీటి పాత్రలు ఏర్పాటు చేయాలని పిలుపునిస్తున్నారు. వేసవికాలంలో ఒక చిన్న నీటి పాత్ర… ఎన్నో ప్రాణాలకు జీవదానం చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకొని, అందరూ కలిసి మూగజీవాల దాహాన్ని తీర్చాలని కోరుతున్నారు. మన చేతిలోనే ఉంది… ఒక పాత్రలో నీరు పెట్టి అనేక ప్రాణాలకు జీవం ఇవ్వడం!

### వంతుల వారి గ్రామ సేవకులనందరినీ

# యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలి

– ప్రభుత్వ ఉద్యోగులుగా(జిపిఓలుగా అటెండర్లుగా)
వెళ్ళిన వారు వంతుల వారి పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి
– సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 09. (ప్రజాజ్యోతి)** గురువారం జిల్లా కలెక్టర్ కి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే గ్రామ సేవకుల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా జిపివోలుగా అటెండర్లుగా వెళ్లినవారు వంతుల వారి గ్రామ సేవకులకు సంఘంలో గానీ కులంలో గానీ కూర్చుని మాట్లాడుకున్నదాని ప్రకారం పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తరతరాల నుండి తాత ముత్తాతల నుండి వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తిని చదువుకున్న వాళ్ళు బతకనీలే అనే పెద్ద మనసుతో పనిని వదులుకొని ఊరికి ఒక్కరిని జిపివోలుగా వీఆర్వోలుగా ఎక్కిస్తే చాలామంది మాట్లాడుకున్న అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు ఇది చాలా అన్యాయమైన పని కాబట్టి వెంటనే మాట్లాడుకున్న దాని ప్రకారం ఏ గ్రామంలో పెండింగ్ ఉన్నదో వారు కచ్చితంగా తొందర్లోనే క్లియర్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్వీర్, రవి, శేఖర్ సాయిలు, అనిల్, గోపి, సాయిలు పోచయ్య రాజయ్య నర్సింలు మరియు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

### నోడల్ అధికారికి తెలిసే

# అడ్మిషన్లు జరుగుతున్నాయా: జీవన్ రాథోడ్




**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** ఇంటర్ బోర్డు నుంచి ఎటువంటి అనుమతి లేకపోయినా బోధన్ లో ఉన్నటువంటి శ్రీ విజయసాయి పేరు మీద బాన్సువాడ పట్టణంలో విజయసాయి పేరుతో బ్రాంచ్ పెట్టి అడ్మిషన్లు నిర్వహిస్తున్న విజయసాయి విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి షేక్ సలాం కు వినతి పత్రం అందజేసిన జీవన్ రాథోడ్ ఈ సందర్భంగా డి ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి నిజాంబాద్ లోని బోధన్ పట్టణంలో గల శ్రీ విజయసాయి జూనియర్ కళా శాల పేరు తో బాన్సువాడ పట్టణంలోని రెండో బ్రాంచ్ గతంలో బుడిమి రోడ్ లో గల ఠాగూర్ జూనియర్ కాలేజీ బిల్డింగ్ లో విజయ్ సాయి జూనియర్ కాలేజ్ పేరుతో అడ్మిషన్ నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యార్థులు తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నటువంటి శ్రీ విజయ్ సాయి జూనియర్ కాలేజ్ యజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ఇంటర్ బోర్డ్ నిబంధనలు పాటించకుండా ఠాగూర్ జూనియర్ కాలేజ్ షిఫ్టింగ్ కాకుండా శ్రీ విజయ్ సాయి జూనియర్ కాలేజ్ ఆ బిల్డింగ్ లో అనుమతి లేకపోయినా అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది కావున బాన్సువాడ నియోజకవర్గ విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు గమనించలని కోరారు. వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే రాష్ట్ర ఇంటర్ బోర్డ్ కి వెళ్లి జిల్లా నోడల్ ఆఫీసర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూన్నమన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి నహీం, సహాయ కార్యదర్శి దాసు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల జాబ్ మేళాకు విశేష స్పందన

– ముత్తూట్ ఫైనాన్స్ విజయ బయో ఫార్మా నిర్వహించిన జాబ్ మేళా

**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ బిచ్కుంద లో గురువారం ఐ.క్యూ.ఏ.సి మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు స్థానిక విద్యార్థుల తో పాటు నియోజకవర్గంలో ని నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధి బాలకృష్ణ హెచ్. ఆర్. మేనేజర్, విజయ బయో ఫార్మా కంపెనీ ప్రతినిధి నరేష్ పాల్గొని విద్యార్థులతో ఇంటర్వ్యూ నిర్వహించి జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కె .అశోక్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు విద్య మాత్రమే సరిపోదు దానికి తోడు సరైన అవకాశాలు మార్గదర్శనం కూడా అవసరమని మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా సంస్థల ప్రతినిధులతో కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఎంపికైన విద్యార్థుల కు అభినందనలు తెలియజేశారు. నిర్వాహకులకు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.టి.అశోక్ రావు మాట్లాడుతూ 130 విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అందులో 31 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ. ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ జి. రమేష్ బాబు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# అకాల వర్షాల వల్ల నష్టం: రైతులకు కాంగ్రెస్ అండ

– ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి)** అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకుని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.పంట నష్టంపై ఇప్పటికే వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో సర్వే చేయించామని ఎమ్మెల్యే వెల్లడించారు. నష్టానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు రెండు వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి, ధర్పల్లి మండలంలోని రామడుగు, దమ్మన్నపేట, తండాలు, సిరికొండ మండలంలో తాట్పల్లి చీమన్ పల్లి, పందిమడుగు, పెద్ద వాల్గోట్, కొండూర్ గ్రామాలలో ఎక్కువగా నష్టం సంభవించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి.. రైతులు కష్టాల్లో ఉన్న వేళ ప్రతిపక్షాలు అండగా నిలవాల్సింది పోయి చిల్లర రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. బీజేపీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పంట నష్టం విషయమై ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి పోసాని శ్రీనివాస్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, పార్టీ నాయకులు మునిపల్లి పెద్ద సాయి రెడ్డి, మునిపల్లి సాయి రెడ్డి, వాసు బాబు, ఉమ్మాజీ నరేష్, హన్మండ్లు, రాంచందర్ గౌడ్, శ్యాంసన్, అంబర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాన్ని

# ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఏప్రిల్. 19** ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అనంతరం ఆయనకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డిఇందల్వాయి పి ఎ సి సి ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని పరిపాలన తెలంగాణలో రైతులను ఆదుకునేది తమ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల చిత్తశద్ధితో ఉంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు రైతులు పండించిన వరి పంటను ఎలాంటి కోతలు లేకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేపడుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి అన్నారు. గురువారం ఇందల్వాయి పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో గన్నారం శివారులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా తూకం వద్ద పూజలు చేసి కొనుగోలు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులను రాజును చేసే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని రైతు సంక్షేమ పనులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇది ఓర్వలేకే బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తప్పకుండా రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఎక్కడలేని విధంగా మన దగ్గరే వరి అత్యధికంగా సాగు అవుతుందన్నారు. దాదాపుగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 218 కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు సాగు చేసిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ స్థానిక గన్నారం సర్పంచ్ సుజాత-శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ మయూరి మేడం. సెక్రటరీ శ్రీకాంత్. సిబ్బంది రవి. కిషన్. వినోద్. పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,మునిపల్లి సాయి రెడ్డి, ముసుకు సాయి రెడ్డి, అమృతాపూర్ గంగాధర్,పోలసాని శ్రీనివాస్, వాసు బాబు,ఉమ్మాజి నరేష్,హన్మండ్లు,రాంచందర్ గౌడ్,శ్యాం సన్,అంబర్ సింగ్ ఆయా గ్రామాల సర్పంచులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### సిర్నాపల్లి వేంకటేశ్వర స్వామి

# ఆలయ బ్రహ్మోత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా డా.ఆర్.భూపతి రెడ్డికన్నుల పండువగా సాగిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడి రూ.10 లక్షలు ఆలయ అభివృద్ధికి కేటాయింపు సిర్నాపల్లి అంటే తనకు ఎంతో అభిమానంఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సాగిన స్వామివారి కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ మేరకు వేద పండితులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ… ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండపం నిమిత్తం రూ. 10 లక్షలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ , పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,మునిపల్లి సాయి రెడ్డి, ముసుకు సాయి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృతాపూర్ గంగాధర్,పోలసాని శ్రీనివాస్, వాసు బాబు,ఉమ్మాజి నరేష్,హన్మండ్లు,రాంచందర్ గౌడ్,శ్యాం సన్,అంబర్ సింగ్,స్థానిక సిర్నాపల్లి ఉప సర్పంచ్ సుదర్శన్,ఆయా గ్రామాల సర్పంచులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### పేద ప్రజలకు అండగా

# ముఖ్యమంత్రి సహాయ నిధి



**మెండోరా: ఏప్రిల్ /09 (ప్రజా జ్యోతి)** మెండోరా మండలంలోని వెల్గటూర్ గ్రామంలో పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి గురువారం అందజేశారు. ఈ చెక్కును బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్, నిజామాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ సోమ్ రాజేందర్‌ల చొరవతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య యాదవ్‌తో పాటు బాలయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, ములుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం గోదాంను

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 09. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్ సమీపం లో గల ఈవీఎం గోదాం ను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు.ప్రతీ నెల నిర్వహించే నియమిత తనిఖీలలో భాగంగా ఈవీఎం గోదాంను సందర్శించి పరిశీలించారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల పనితీరు, డబుల్ లాక్ సిస్టమ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల స్థితి, నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.అనంతరం వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ, ఎన్ వి గిరి, తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక పూట 'పని కోసం'.. ఓ రోజంతా 'ఎదురుచూపు'!

– పనికోసం వేకువజామునే పట్టణానికి పయనం..!
– నర్సాపూర్ అడ్డాపై'ఆశ'తో నిరీక్షిస్తున్న కార్మికులు



**నర్సాపూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** సూర్యుడు ఉదయించకముందే వారి పయనం మొదలవుతుంది. చేతిలో సద్ది మూట.. కళ్లలో ఒక పూట పని దొరుకుతుందన్న ఆశ. పట్టణ కేంద్రంలోని 'లేబర్ అడ్డా' వద్ద నిత్యం కనిపిస్తున్న దృశ్యమిది. నర్సాపూర్ చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది కూలీలు ప్రతిరోజూ పనుల కోసం ఇక్కడ గుంపులుగా చేరుతున్నారు.

**అడ్డాకు ఎందుకు వస్తారంటే..?**

గ్రామాల్లో వ్యవసాయ పనులు లేని సమయంలోనూ, ఒకే దగ్గర స్థిరమైన పని దొరకని వారు ఈ 'అడ్డా'ను ఆశ్రయిస్తారు. ఇక్కడకు వస్తే భవన నిర్మాణ పనులు, మట్టి పనులు, పెయింటింగ్, లోడింగ్–అన్ లోడింగ్ వంటి ఏదో ఒక పని దొరుకుతుందన్నది వారి నమ్మకం. పట్టణంలోని యజమానులు, కాంట్రాక్టర్లు తమకు కావాల్సిన కూలీలను ఇక్కడి నుంచే తీసుకెళుంటారు. పురుషులకు 600 నుంచి 800 వరకు, మహిళాలకు 400 నుంచి 500 వరకు. నైపుణ్యం కలిగిన మేస్త్రీలైతే 900 నుంచి 1200వరకు ఉంటుంది.

**నిరీక్షణే మిగులుతోంది..**

"ప్రతిరోజూ ఉదయం 7 గంటలకే ఇక్కడికి వస్తాం. ఎవరైనా యజమాని వచ్చి తీసుకెళ్తే ఆ రోజుకు గడిచినట్లే. కొన్ని రోజులు ఎంత సేపు వేచి చూసినా పని దొరకక ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లాల్సి వస్తోంది" అని పలువురు కూలీలు చెప్పుకొచ్చారు. ఒకవైపు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, మరోవైపు రోజువారీ కూలీ పెరగకపోవడంతో తమ సంసారాలు నెట్టుకురావడం భారంగా మారిందని వారు వాపోయ్యారు.

## పరి'శుభ్రత'కు
## పాతరెస్తూ వ్యాపారుల ఇష్టారాజ్యం!

– సిబ్బంది శ్రమిస్తున్నా వీడని చెత్త కష్టాలు – మున్సిపల్ అధికారులకు ఆర్టీసీ విజ్ఞప్తి



**నర్సాపూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** నిత్యం వేలాది మంది ప్రయాణికులతో కళకళలాడే నర్సాపూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ అవరణలో పారిశుద్ధ్యం పడకేసింది. ఆర్టీసీ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రాంగణాన్ని శుభ్రపరుస్తున్నా, కొందరు చిరు వ్యాపారుల నిర్లక్ష్యం వల్ల బస్టాండ్ ఆవరణ చెత్తకుప్పగా మారుతోంది. ముఖ్యంగా మూత్రశాలల సమీపంలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి అందవికారంగా తయారవడమే కాకుండా, దుర్వాసనతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలోని ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన కొందరు చిరు వ్యాపారులు నిబంధనలను బేఖాతారు చేస్తున్నారు. కొబ్బరి బొండాల వ్యాపారులు ఆ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేస్తున్నారు. వ్యాపారాల వల్ల వచ్చే చెత్తను నిర్దేశించిన చోట వేయకుండా ప్రాంగణంలోనే వదిలి వెళ్తున్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు పలుమార్లు హెచ్చరించినా, వ్యాపారులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

**చర్యలు తీసుకోవాలని కోరుతున్న ఆర్టీసీ**

బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలకు వ్యాపారులు అడ్డుతగులుతున్నారని ఆర్టీసీ అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, బస్టాండ్ ఆవరణలో చెత్త వేస్తున్న వ్యాపారులను మందలించాలని, ఆక్రమణలను తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.

## విద్యార్థి సమస్యలపై పోరాటమే లక్ష్యం

– ఎన్ఎస్‌యూఐ సంఘం నాయకుడు ప్రభులింగం
– కొన్యాల పాఠశాలలో ఆవిర్భావ దినోత్సవం వేడుక



**నర్సాపూర్/హత్నూర ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** విద్యార్థుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఎన్ఎస్‌యూఐ పని చేస్తుందని ఆ సంఘం నాయకుడు ప్రభులింగం పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కొన్యాల ప్రాథమిక పాఠశాలలో ఆవిర్భవ వేడుకలను నిర్వహించి, విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రభులింగం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థి లోకం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఎన్ఎస్‌యూఐ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. పాఠశాల స్థాయి నుంచి కళాశాల వరకు విద్యార్థులకు ఎలాంటి సమస్య ఎదురైనా, తాము ముందుండి పరిష్కారం కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి సమస్యల పరిష్కారానికి పోరాటాలను ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు యాదుల్, సుధాకర్, కార్తీక్, గణేష్, కిరణ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## క్షీరాసాగర్‌లో ఉద్యాన
## విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు సదస్సు



**ములుగు,ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని మోజర్ల ఉద్యాన కళాశాల గ్రామీణ ఉద్యాన పనుల అనుభవ కార్యక్రమంలో భాగంగా ములుగు మండల క్షీరసాగర్ గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్టికల్చర్ సైన్సెస్ సహకారంతో గురువారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి హాజరై సర్పంచ్ కొన్యాల బాల్రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోజర్ల కళాశాల విద్యార్థులు గ్రామంలోని రైతులు సాగు చేసే పద్ధతులు పంటల నమూనాలు అధ్యయనం చేశారు. పంటలకు తక్కువ మోతాదులో రసాయన ఎరువులు పురుగుల మందులు వినియోగించాలని రైతులకు సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్,అగ్రి వోల్టాయిక్ వ్యవస్థ,మల్చింగ్ విధానం,వివిధ కూరగాయల హైబ్రిడ్ రకాలపై ప్రదర్శనలు నిర్వహించగా గ్రామస్తులతో కలిసి ఉపకులపతి సందర్శించారు. రైతులు పంటలపై పిచికారి సమయంలో పాటించాల్సిన భద్రత నియమాల గురించి వివరించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రోత్సహించడానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉప కులపతి డాక్టర్ దండరాజిరెడ్డి మాట్లాడుతూ క్షీరసాగర్ గ్రామాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం దత్తత తీసుకొని సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరవేయడంతో పాటు నేల పరీక్షలు నిర్వహించడం వ్యవసాయ మరియు ఉద్యాన శాఖల తో కలిసి టెక్నాలజీ సెంటర్ స్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ సురేష్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సుచిత్ర, ఉపసర్పంచ్ నరేష్, మాజీ సర్పంచులు కాగిత యాదమ్మ నర్సింగరావు, వెంకటేష్ గౌడ్, విశ్వవిద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ సతీష్, సింధుజ, రాజశేఖర్ గ్రామ రైతులు, మోజర్ల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం నాడు 'కలకల'.. నేడు 'విలవిల'

– అరకొరగా నిలిచిన కాలువ పనులు..! – వేసవి ఎండలకు అడుగంటిన జలాలు – పర్యవేక్షణ కరువు..అక్రమార్కుల జోరు





**నర్సాపూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి, మంతుర్ గ్రామాల కలయిక ప్రాంతంలో గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'కాళేశ్వరం' ఎత్తిపోతల పథకం పనులు ప్రస్తుతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రభుత్వం మారడంతో పనుల వేగం మందగించడమే కాకుండా, కాలువ తవ్వకాలు మధ్యలోనే నిలిచిపోయాయి. గత వర్షాకాలంలో ఈ కాలువల్లో నీరు చేరి జలకళతో 'కళకళ'లాడగా, ప్రస్తుతం వేసవి తీవ్రతకు అవి విలవిలలాడుతున్నాయి.

**నీటి వృధా.. అక్రమార్కుల స్వలాభం**

నిలిచిపోయిన పనులను ఆసరా చేసుకుని కొంతమంది ఇసుక అక్రమార్కులు కాలువల్లోని నీటిని తమ స్వలాభం కోసం ఉపయోగిస్తూ వృధా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రకృతి సిద్ధంగా వచ్చిన జలాలను కాపాడాల్సిన అధికారులు అటువైపు చూడకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతుంటే, మరోవైపు ఉన్న నీరు కూడా దుర్వినియోగం కావడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అడుగంటిన 'జల,కళ'**

వేసవి కాలం ప్రారంభం కావడంతో ఎండల తీవ్రత పెరిగి కాళేశ్వరం కాలువల్లో నీరు పూర్తిగా ఇంకిపోయింది. ఫలితంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో బూగర్భ జలాలు కూడా తగ్గిపోయాయి. పనులు పూర్తి చేసి ఉంటే ఈ వేసవిలో సాగు, తాగు నీటికి ఇబ్బంది ఉండేది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించి, అక్రమంగా నీటిని ఉపయోగించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నర్సాపూర్‌లో 'మట్టి' మాఫియా.. అడ్డుఅదుపు లేని దోపిడీ!

– కాసుల కక్కుర్తిలో కాళేశ్వరం మట్టి మాయం – పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమ రవాణా – రాకీ అండదండలతో ఆకాశమే హద్దుగా దందా





**మెదక్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంగా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. కాసుల కక్కుర్తిలో పడిన అక్రమార్కులు కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో భాగంగా వెలికితీసిన మట్టిని అక్షయపాత్రలా వాడుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన వారు మిన్నకుండిపోవడంతో, మట్టి గుట్టలను తవ్వి అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా సాగుతున్న ఈ దందా నర్సాపూర్ పరిసరాల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది.

**రాజకీయ అండ.. అధికారుల వెన్నుదన్ను?**

నర్సాపూర్ అంటేనే మట్టి మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వీరికి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతోనే, నిబంధనలను బేఖాతరు చేస్తూ నిరంతర ప్రక్రియగా ఈ దోపిడీ సాగుతోంది. రోజుకు వందలాది టన్నుల మేర మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ ఆకాశానికి నిచ్చెన వేస్తున్నారు. సంబంధిత కాళేశ్వరం అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడాన్ని ఆసరా చేసుకుని, అక్రమార్కులు ఇష్టారాజ్యంగా మట్టిని తరలించి లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు.

**పగలు, రాత్రి తేడా లేకుండా..**

ఈ అక్రమ రవాణాకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా పోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు మట్టి ఒక వరంలా మారి, మాఫియాకు కాసుల వర్షం కురిపిస్తోంది. పర్యావరణానికి మరియు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా, యంత్రాంగం పట్టనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? ఉన్నతాధికారులు స్పందించి, మట్టి దోపిడీపై ప్రత్యేక నిఘా ఉంచి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గంగాపూర్‌లో మెగా వైద్య శిబిరం

– ఆర్వీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా మందుల పంపిణీ



**చిన్నకోడూరు, ఏప్రిల్ 09,(ప్రజా జ్యోతి):–** గంగాపూర్ గ్రామంలో ఆర్వీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండెల్లి భవానివేణు యాదవ్ మాట్లాడుతూప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చిన్నచిన్న అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు, గుండె సంబంధిత సమస్యలు, కళ్ళ సమస్యలతో పాటు తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కిషన్, తిరుపతి, లత, బాలమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి అసత్య ప్రచారాలు మానుకో



**చిన్నకోడూర్, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):–** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై అసత్య ఆరోపణలు మానుకోవాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పుచ్చకాయల సురేందర్ రెడ్డి హెచ్చరించారు. మండల పరిధి విఠలాపూర్ లో ఆయన మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ డిపార్ట్మెంట్ ను పట్టించుకోకుండా మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు పై అసత్య ఆరోపణలు చేయడం ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. పొంగులేటి పూటకో మాట మాట్లాడడం పరిపాటిగా మారిందన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని సొంత కంపెనీ లాగా మార్చుకొని డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్మును రాఘవ కన్స్ట్రక్షన్ కు మల్లించడం దారుణమన్నారు. వ్యక్తిగత విమర్శలు మానుకోని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు చిలకల పురుషోత్తం రెడ్డి, మహేందర్ రెడ్డి, సింగిరెడ్డి, రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## సింగడగూడ అభివృద్ధికి
## కోకాకోలా కంపెనీ నిధుల మంజూరు

– పాఠశాలకు, గ్రామపంచాయతీకి వాటర్ ప్లాంట్‌లు చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ వాహనం అందజేత








**ములుగు,ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని సింగన్నగూడా గ్రామపంచాయతీ అంగన్వాడి అభివృద్ధికి 15 లక్షల నిధులు, గ్రామపంచాయతీ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్ల ఏర్పాటు,చెత్త సేకరణ కోసం ఎలక్ట్రిక్ వాహనం కోకా కోలా కంపెనీ వారి సహకారంతో అందించగా గురువారం స్థానిక సర్పంచ్ కంచనపల్లి నాగరాణి స్వామి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి చేసుకోవడానికి చాలా పనులు ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయడానికి గ్రామస్తుల సహకారం అవసరమని గ్రామస్తులు అందరూ సహకరిస్తే అభివృద్ధి చేస్తానని నాగరాణి తెలిపారు. గ్రామపంచాయతీ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్లాంట్,గ్రామంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వాణ కోసం చిత్త సేకరణ చేయడానికి ఎలక్ట్రిక్ వాహనాన్ని అందించి అంగన్వాడి అభివృద్ధి కోసం పదిహేను లక్షల సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అభివృద్ధికి సహకరించిన కోక కోళ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోకోకోలా కంపెనీ ప్రతినిధులు, ఉప సర్పంచ్ చరణ్ రాజ్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాలకృష్ణ,ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అప్పుల ఊబిలో
## కూరుకుపోయి యువకుడు అదృశ్యం



**నర్సాపూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** ఆన్‌లైన్ బెట్టింగ్‌ల మాయలో పడి అప్పులపాలైన ఓ యువకుడు మనస్తాపంతో అదృశ్యమైన ఘటన నర్సాపూర్‌లో చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన తరువెల్లి చరణ్ (23) ఈ నెల 1వ తేదీన మొబైల్ షాపుకు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చరణ్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి అప్పులు చేసినట్లు తండ్రి నాగభూషణం ఫిర్యాదులో పేర్కొన్నారు. అదృశ్యమైన సమయంలో నీలం రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బస్టాండ్‌లో
## 'జేబుదొంగ'కు దేహశుద్ధి!

**నర్సాపూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో గురువారం ఓ జేబుదొంగకు ప్రయాణికులు దేహశుద్ధి చేశారు. బస్టాండ్‌లో ఇరువురు దంపతులు బస్సు ఎక్కే క్రమంలో రద్దీని ఆసరాగా చేసుకుని సదరు జేబుదొంగ మహిళా భర్త జేబులో చేయి పెట్టి మొబైల్ ఫోన్ తన్కరించేందుకు యత్నించాడు. ఇది గమనించిన భార్య వెంటనే అప్రమత్తమై దొంగను పట్టుకుని చెంప చెల్లుమనిపించింది. స్థానికులు అతడిని పట్టుకుని నిలదీయగా, నంద్యాలకు చెందిన వాడినని గుమ్మడిదలలో నివాసం ఉంటూ పని నిమిత్తం నర్సాపూర్ వచ్చానంటు చెప్పసాగాడు. చివరకు ప్రయాణికులు అతడిని గట్టిగా మందలించి వదిలిపెట్టారు.



## పారదర్శకంగా ఉపాధి హామీ పనులు

- పనిచేసిన వారికే ఉపాధి హామీ డబ్బులు
- ఫీల్డ్ అసిస్టెంట్లకు కార్మికులు సహకరించాలి
- చెంగోల్‌లో పారిశుద్ధ్యపు పనులను పరిశీలించిన ఎంపీడీవో, సర్పంచ్





**తాండూరు ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులలో పనిచేసిన కూలీలకు న్యాయం జరుగుతుందని తాండూరు ఎంపీడీవో విశ్వ ప్రసాద్ సూచించారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఉపాధి హామీ పనులకు వెళ్లిన లబ్ధిదారుడి ఫోటో తీయడంతోపాటు ఆయన చేసిన పనిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. చేసిన పనికి తగిన డబ్బులు సకాలంలో వస్తాయన్నారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేదని ఎవరు చెప్పినా కూడా నమ్మవద్దని కూలీలకు సూచించారు. ఉపాధి హామీ పనులతో ప్రతి కుటుంబానికి కూడా జీవనోపాధిగా దోహదపడుతుందని చెప్పారు. అనంతరం చెంగోల్ గ్రామ సర్పంచ్ యం నర్సమ్మ, ఎంపీడీవో విశ్వప్రసాద్ గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్యపు పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు అనునిత్యం గ్రామంలో పారిశుద్ధ్యపు వ్యవస్థపై పనిచేయడంతోనే గ్రామంలో అందరూ కూడా ఆరోగ్యవంతంగా ఉంటారని చెప్పారు. పారిశుద్ధ్య వ్యవస్థ స్తంభిస్తే అనేక జబ్బులకు దారితీస్తుందన్నారు. మురుగునీటి కాలువలను శుభ్రం చేయడంతో పాటు, చెత్త తరలించడంలో కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు. దీంతో గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## మౌళిక వసతులను మరింత మెరుగు పరిచి కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సర్కిళ్లకు చెందిన జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నియోజకవర్గంలోని నూతన అభివృద్ధి పనులు, నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంజూరైన 32 కోట్ల విలువగల పనులను పూర్తి చేయాలని, అలాగే నూతనంగా 72 కోట్ల నిధుల వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలకు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ప్రజా అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా వివిధ డివిజన్లో పరిధిలోని బస్తీలు, కాలనీలలో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో నూతన సిసి రోడ్లతో పాటు రోడ్డు ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులు, భూగర్భ డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన మౌళిక వసతులను కల్పించాలి.పెరుగుతున్న పట్టణీకరణ, జనాభాకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా అవసరమైన చోట భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులను చేపట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీకాంతి, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈఈలు పాపమ్మ, సంధ్య, డి. విరాట్ రాజ్, వసంత, బాల మురళీ, ఏఈలు అనురాగ్, కళ్యాణ్, గోపాల క్రిష్ణ, ప్రవీణ్ కుమార్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు ఆధారంగా పదవులు వరిస్తాయి

జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచనలు




**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా ఆవుల బాలరాజు యాదవ్, జనరల్ సెక్రటరీలుగా బంగారు సదానంద్, గోన శాంసన్ రాజులు నియమితులైన నేపథ్యంలో వారు గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయని, పదవులు అలంకారం కాదని, బాధ్యతలు మరింత పెరిగాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.కార్యకర్తల శ్రేయస్సు మరియు పార్టీ అభివృద్ధి కోసం ఈ పదవులను వినియోగిస్తేనే మరింత పేరు ప్రఖ్యాతులు సంపాదించి భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పట్టపగలే అక్రమ మైనింగ్...

చూస్తూ ఊరుకుంటున్న అధికార యంత్రాంగం!




- కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు
- ప్రజల్లో ఆగ్రహం, చర్యలపై సందేహాలు

**పరిగి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలంలోని జాఫర్‌పల్లి -- ఖుదావనపూర్ శివారు ప్రాంతంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు వెలుగుచూస్తున్నాయి. కొండలను తొలచి మట్టిని తరలిస్తూ విక్రయిస్తున్నారనే ఆరోపణలు స్థానిక కాంగ్రెస్ నాయకులపై వినిపిస్తున్నాయి. పట్టపగలే భారీ యంత్రాలతో ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్నా, సంబంధిత అధికార యంత్రాంగం మాత్రం కనీస చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. స్థానిక ప్రజల ప్రకారం, రోజూ ట్రాక్టర్లు, లారీలతో మట్టిని తరలిస్తూ వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం బహిరంగంగానే కొనసాగుతున్నా, ఎలాంటి తనిఖీలు, నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం ప్రజల్లో అసహనానికి దారి తీసింది. "ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు కళ్లుమూసుకుంటున్నారు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలసదన్ పరిగిలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం

మహిళల భద్రత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం: షీ టీమ్ ఇన్‌చార్జ్ నర్సిములు





**పరిగి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :**
పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలసదన్ లో గురువారం షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇన్‌చార్జ్ నర్సిములు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. అత్యవసర సేవలైన 100 డయల్, షీ టీమ్ హెల్ప్‌లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నివారణపై చర్చించారు. మద్యపాన నిషేధం, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలపై కూడా విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ సూపరింటెండెంట్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీమ్ సభ్యులు బి. సావిత్రి, శోభ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, సమాజంలో భద్రతా చైతన్యం కల్పించడం ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ క్యాంప్ సక్సెస్






- విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వృత్తి విద్య కోర్స్‌లు
- పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి

**తాండూరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గేట్ సమీపంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం వృత్తి విద్యా కోర్స్ (ఒకేషనల్) ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ విభాగంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తాండూరు పట్టణంలోని ఆరాధ్య ఎడ్యుకేషన్ శిక్షణ కేంద్రంలో10 రోజుల పాటు జరిగిన సమ్మర్ క్యాంపు తరగతులు విజయవంతంగా పూర్తి చేసామని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్స రంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఒకేష నల్ వృత్తివిద్య కోర్స్‌లో భాగంగా విద్యార్థులకు జ్ఞానం, నైపు ణ్యాలను అభివృద్ధి చేయడానికి ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యా ర్థులు ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందుతూ భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలను పొందడంతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడుతుంద న్నారు. ఇట్టి కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయు రాలు సుష్మ క్రాంతి, వీసీ ఉపేందర్,హెచ్ఆర్ ప్రభాకర్, విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రభుత్వ బడులకు రక్షణ కరువు

- కుంట్లూరు హై స్కూల్‌లో వరుస చోరీలు
- విద్యార్థుల దాహార్తిని తీర్చే వాటర్ ఫిల్టర్ మోటర్ ను వదలని చోరులు.
- పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్


**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులను ప్రైవేటు బడులకు దీటుగా తీర్చిదిద్ది బలోపేతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే వల్లే వేస్తున్న ఆచరణలో మాత్రం అది రూపు దాల్చడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.కొత్త వసతుల మాట దేవుడెరుగు,ఉన్న వస్తువులు మాయమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని కుంట్లూరు డివిజన్ లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు వరుస చోరీలకు పాల్పడుతున్నారని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుంట్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు హైస్కూల్ రూపు రేఖలు మార్చి ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తాను సంకల్పించుకుంటే కొన్ని అదృశ్య శక్తులు తన లక్ష్యానికి అడ్డుగా నిలుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు గత 40 రోజుల క్రితం ఎన్జీవోస్ ఆర్గనైజేషన్ వారు తమ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.ఇది అమర్చిన కొద్ది రోజులకే వాటర్ ఫిల్టర్ కు ఉన్న మోటార్ ను గుర్తు తెలియని దుండగులు దొంగిలించడం జరిగిందన్నారు.అసలే వేసవికాలం విద్యాభ్యాసం కోసం పాఠశాలకు వచ్చే విద్యార్థులు దాహార్తితో అలమటించకూడదనే ఆలోచనతో తన సొంత నిధులు 22 వేల రూపాయలు వెచ్చించి వాటర్ ఫిల్టర్ కు నూతన మోటర్ అమర్చడం జరిగిందన్నారు. స్కూల్ మొదటి అంతస్తుకు వెళ్లే మెట్ల మధ్యలో ఈ ఫిల్టర్ ను అమర్చడం జరిగిందని గతంలో లాగా చోరీ సంఘటనలు పునరావృతం కాకూడదని ఉద్దేశంతో దొంగతనానికి పాల్పడే దుండగులు మెట్ల పై నుండి ఫిల్టర్ వద్దకు చేరుకోకుండా ఉండేందుకు తాను మరో 30 వేల రూపాయలు తన సొంత నిధులు వెచ్చించి వాటర్ ఫిల్టర్ కు రక్షణ కవచంగా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు గ్రిల్స్ కు పైనుండి రేకులు అమర్చే పని ఉండగా ఇంతలోనే గురువారం ఉదయం పాఠశాలకు చేరుకొని చూసేసరికి వాటర్ ఫిల్టర్ గేటుకు వేసిన తాళం గుర్తుతెలియని దుండగులు పగులగొట్టి వాటర్ ఫిల్టర్ మోటర్ ను ఎత్తుకు వెళ్లడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల వసతుల కోసం తన సొంత డబ్బులతో సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తుంటే తనకు సహకరించవలసింది పోయి తన లక్ష్యానికి అడ్డుపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన తరువాత చేతులు కడుక్కోవడానికి స్కూల్ వెనుకవైపు గతంలో నల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు తెలియని దుండగులు వాటిని కూడా చోరీ చేయడం జరిగిందన్నారు.కుంట్లూరు ప్రభుత్వ హైస్కూల్ లో సీసీ కెమెరాలు లేకపోవడం, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించకపోవడంతో హై స్కూల్ కు రక్షణ కరువైందన్నారు. గతంలోనూ విద్యార్థులకు పాఠాలు బోధించే ఐ ఎఫ్ టి ప్యానల్స్ కు చెందిన బ్యాటరీలను సైతం దొంగలు ఎత్తుకు వెళ్లడం జరిగిందన్నారు.వరుస చోరీల గురించి హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా వారు పట్టించుకోలేదని వాపోయారు,విద్యార్థుల దాహార్తిని తీర్చే ఫిల్టర్ దొంగిలించడం,వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితులను హయత్ నగర్ పోలీసులు గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.హైస్కూల్లో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ఎవరైనా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మోటార్ చోరీ విషయంపై ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ హయత్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ ను ఫోన్ లో సంప్రదించి వివరణ కోరగా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇక నుండి ప్రతిరోజు రాత్రి వేళల్లో కుంట్లూరు ప్రభుత్వ హైస్కూల్ వద్ద పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని, ఇప్పుడే తమ సిబ్బంది స్కూల్ వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తారని ఆయన తెలిపారు.

## నవభారతి విద్యా నికేతన్ హై స్కూల్ 39వ వార్షికోత్సవం

పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్



**పరిగి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణంలోని నవభారతి విద్యా నికేతన్ హై స్కూల్‌లో 39వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మకత, క్రమశిక్షణ తోపాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని, గురువుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ముజీబర్ రెహ్మాన్, డా. ముతబ్ ఉర్ రెహ్మాన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అలాగే తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం మూడో దశ ప్రారంభం

– జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహేశ్వర్




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి) :** కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం మూడో దశ ప్రారంభమైనట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మహేశ్వర్ తెలిపారు. యువతకు ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించి, వ్యాపార అనుభవం తో పాటు ఉద్యోగ అవగాహన పెంపొందించడం ఈ పథకం లక్ష్యం అని పేర్కొన్నారు. 18--25 సంవత్సరాల మధ్య వయస్సు గల 10వ, 12వ తరగతి, ఐటీఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసినవారితో పాటు డిగ్రీ, పీజీ చివరి సంవత్సరం చదువుతున్నవారు, దూరవిద్యలో ఉన్నవారు అర్హులని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.12 లక్షల లోపు ఉండాలి. ఇంటర్న్‌షిప్ కాలవ్యవధి 6 నుంచి 9 నెలలు ఉండగా, నెలకు రూ.9,000 స్టైఫండ్ అందజేయబడుతుంది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను ప్రైమ్ మినిస్టర్ ఇంటర్ షిప్ స్కీమ్ పోర్టల్ (https://pminternship.mca.gov.in/login/) ను సందర్శించి దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 11 6090 లేదా జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

## ఈ నెల 18న గండి మైసమ్మ బస్తీలో హిందూ సమ్మేళనం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి) :** గండి మైసమ్మ బస్తిలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమాన్ని రమణ మహర్షి ట్రస్ట్ అధ్యక్షుడు ఏమండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఈ నెల 18 న శనివారం సాయంత్రం 6.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఏమండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. హిందూ సమ్మేళనంలో హిందూ బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## తాళం వేసిన రెండు ఇళ్లల్లో చోరీ






**హైదరాబాద్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** తాళమేసిన రెండు ఇళ్లల్లో చోరీలు జరిగిన ఘటన మేడిపల్లి పి ఎస్ పరిధిలో జరిగింది. పీర్జాదిగూడ మల్లికార్జున్నగర్కు చెందిన శ్రీరాములు తన అన్న చనిపోవడంతో ఇంటికి తాళం వేసి వారాసిగూడకు వెళ్లారు. బుధవారం తిరిగి రాగా బీరువాలోని 4 తులాల బంగారం చోరీ అయింది. సాయిఐశ్వర్య కాలనీకి చెందిన ఆనంద్ ఈనెల 2న ఊరెళ్లి, బుధవారం వచ్చే సరికి ఇంట్లోని 3 తులాల బంగారం మాయమైంది. పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు.రోజురోజుకీ పెరుగుతున్న ఈ దొంగతనాల పట్ల స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గస్తీ పెంచాలని కోరుతున్నారు. ప్రజలు కూడా తమ ఇళ్లకు పటిష్టమైన భద్రత కల్పించుకోవాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

# టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సర్దార్ హర్మిందర్ సింగ్ నియామకం.

## ఉద్యోగుల సంక్షేమానికి మరింత బలోపేతం

కరీంనగర్ కలెక్టరేట్ , ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న టీఎన్జీవోస్ యూనియన్‌లో కీలక పదవిగా భావించే రాష్ట్ర ప్రచార కార్యదర్శి పదవికి కరీంనగర్ నగరానికి చెందిన ప్రముఖ ఉద్యోగుల సంఘం నాయకుడు సర్దార్ హర్మిందర్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల హైదరాబాద్‌లోని నాంపల్లి టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సంఘ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా పేరుగాంచిన సర్దార్ హర్మిందర్ సింగ్ గత కొంతకాలంగా యూనియన్‌కు చేసిన విశేష సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు రాష్ట్ర నాయకత్వం వెల్లడించింది.తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్దార్ హర్మిందర్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం, ఉద్యోగుల సంక్షేమం వరకు ప్రతి దశలో టీఎన్జీవోస్ యూనియన్ పోషించిన పాత్ర చారిత్రాత్మకమని అన్నారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, వారికి న్యాయం చేయించడంలో యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.తాను కూడా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ యూనియన్ లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజలకు, ఉద్యోగులకు చేరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు.
తనను ఈ కీలక బాధ్యతకు ఎంపిక చేసినందుకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, అలాగే రాష్ట్ర మరియు జిల్లా కమిటీ నాయకులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నియామకం తనపై మరింత బాధ్యతను ఉంచిందని, అందుకు తగిన విధంగా నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు.
ఇదిలా ఉండగా, సర్దార్ హర్మిందర్ సింగ్ నియామకంపై వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి వడ్డకొండ శంకరయ్యలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు మరింత వేగంగా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో సర్దార్ హర్మిందర్ సింగ్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉద్యోగుల సంక్షేమానికి



మరింత సేవలు అందించాలని కోరుకుంటున్నట్టు వారు తెలిపారు.ఈ నియామకం యూనియన్ కార్యకలాపాలకు కొత్త ఊపునిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని సంఘ నాయకులు పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 9( ప్రజాజ్యోతి ) స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచి బంగారు, రజత పతకాలు సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా




హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాంఘిక శాస్త్రంపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ స్టడీస్ ద్వారా విశ్లేషణాత్మక ఆలోచన పెంపొందించి, వివిధ స్థాయిల పోటీ పరీక్షల్లో సులభంగా విజయాలు సాధించవచ్చని తెలిపారు. సాంఘిక శాస్త్రం కేవలం పరీక్షలకే కాకుండా సామాజిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఇటీవల ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్‌లో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు బంగారు, రజత పతకాలను గెలుచుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కోలా అతిథి కిషన్, వి. వేద విహార్, బి. కార్తికేయ గౌడ్, విగ్నేష్, హెచ్. శ్రీహాన్, చైతన్య తదితరులు బంగారు పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమి ఎంక్వైరీకి రూ.10 వేల లంచం..

### అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీకి చిక్కిన ఆర్ ఐ

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి వెలుగులోకి వచ్చింది. భూమి ఎంక్వైరీ నిర్వహించేందుకు రూ.10 వేల



లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ శ్రీమాన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.
రాయదండి గ్రామానికి చెందిన రైతు వెంకటస్వామి భూమి ఎంక్వైరీకి సంబంధించి ఆర్ఐ శ్రీమాన్ లంచం కోరడంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు గురువారం అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో రైతు వెంకటస్వామి లంచం డబ్బులు ఇస్తుండగా అక్కడే ఏసీబీ అధికారులు దాడి చేసి ఆర్ఐ శ్రీమాన్‌ను పట్టుకున్నారు.
దాడి అనంతరం అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో సుమారు ఐదు గంటల పాటు తనిఖీలు, విచారణ నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఆర్ఐ శ్రీమాన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆయనను కరీంనగర్ ప్రత్యేక కోర్టులో హాజరు పరచనున్నట్లు వెల్లడించారు.

## NSUI 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

ఇల్లందకుంట ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండలంలో NSUI 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని



మండల అధ్యక్షులు పసునూటి అన్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ, 1971లో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలో స్థాపించబడిన NSUI కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమని తెలిపారు. విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో ఎదగడానికి NSUI ఒక మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా NSUI ఎల్లప్పుడూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు. NSUIలో పనిచేసే ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ నుండి ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తాయని చెప్పారు.
ఉదాహరణగా NSUI ద్వారా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించబడటం, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్, MLC డా. బల్మూర్ వెంకట్ వంటి నాయకులు కూడా విద్యార్థి దశలో NSUI ద్వారా ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వీరందరినీ ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.
NSUI నాయకులు ఉమ్మడి సందీప్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలసని సుమన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారపెల్లి వంశీ, అలాగే సామ అరుణ్, రమేష్, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి ) ఎన్ఎస్‌యూఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ సుమంత్, జిల్లా మాజీ కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నేతల సమక్షంలో ఎన్ఎస్‌యూఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, సుమారు 10 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. అలాగే మాజీ ప్రధాన కార్యదర్శి బసవేని తేజస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలి జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, విద్యార్థుల సమస్యలు మరియు హక్కుల సాధన కోసం ఎన్ఎస్‌యూఐను కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా స్థాపించారని తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, లౌకిక భావాలను పెంపొందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ ద్వారా విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించి భవిష్యత్తులో మంచి నాయకులను తయారు యూనివర్సిటీలు, ఉస్మానియా యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను బలోపేతం చేయడం జరుగుతుందని వివరించారు.ఈ



చేయడం జరుగుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎన్ఎస్‌యూఐను మరింత బలోపేతం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో విద్యారంగాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, స్పోర్ట్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వైద్యుల అంజన్ కుమార్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఎండి తాజ్, పత్తి మధుకర్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, పర్వత మల్లేశం, వరాల నర్సంగం, మునిగంటి అనిల్, గుర్రం వాసు, పల్లి వెంకట్ రమణ రెడ్డి, సనత్ రెడ్డి, పెదపెల్లి గోపాల్ తదితరులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- తేమ వచ్చిన 24 గంటల్లోనే ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపు
- అనధికార మిల్లర్లకు ధాన్యం పంపితే కఠిన చర్యలు
- హమాలి కార్మికులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా సిద్ధం చేయాలి
- చిన్న రైతులకు ప్రాధాన్యం - వివక్ష లేకుండా కొనుగోలు జరగాలి

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి; జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రబీ ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ధారించామని, ఏప్రిల్ లో కొనుగోలు ప్రారంభించి మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే 24 గంటల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొన్ని కొనుగోలు కేంద్రాలు కేటాయించని మిల్లర్లకు ధాన్యం పంపిస్తున్నట్లు గమనించామని, యాసంగి సీజన్‌లో ఇది పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఆకస్మిక వర్షాల నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన హమాలి కార్మికులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో



హమాలి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. తేమ ధాన్యాన్ని ముందుగా ఎత్తివేయాలని, ఎటువంటి వివక్ష లేకుండా కొనుగోలు జరగాలని స్పష్టం చేశారు. రామగిరి గ్రామ సభలో చిన్న రైతుల ధాన్యం ముందుగా కొనుగోలు చేయలేదని వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని, ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చిన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలోపు కేటాయించిన మిల్లులకు తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు.
యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్ని సంచుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్‌ల ద్వారా 24 గంటల్లో 100% ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాలలో ఉద్రిక్తత...

### కేటీఆర్ పర్యటనలో తొక్కిసలాట..

### జర్నలిస్టులకు గాయాలు



జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్9(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా జగిత్యాలలోని జీవన్ రెడ్డి నివాసం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేటీఆర్ రాకతో ఒక్కసారిగా కార్యకర్తలు, అభిమానులు ఆయన వైపు దూసుకెళ్లడంతో భారీ తొక్కిసలాట చోటుచేసుకుంది.

ఈ గందరగోళం మధ్య వార్తా కవరేజ్ కోసం వెళ్లిన పలువురు మీడియా ప్రతినిధులు తీవ్రంగా గాయపడ్డారు. తోపులాటలో మీడియా కెమెరాలు, ఇతర పరికరాలు కూడా ధ్వంసమయ్యాయి.




ఈ ప్రమాదంలో క్యూ న్యూస్ రిపోర్టర్ సాయి కాలు విరిగింది. మరికొందరు జర్నలిస్టులకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన జర్నలిస్టులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. రిపోర్టర్ సాయి కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## కొత్తపల్లిలోనీటి ఎద్దడికి చర్యలు

### బోరు మోటర్ సాంక్షన్ చేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

గంభీరావుపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం లో గురువారం 3 వ వార్డు లో నీటి సమస్య ఉంది అని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి తెలియజేయగానే వెంటనే స్పందించి బోర్ మోటార్ శాంక్షన్ చేయడం జరిగింది అందులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో బోర్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మరియు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది వార్డ్ ప్రజలు మాట్లాడుతూ, బోర్ మంజూరు చేసిన ఎంపీ హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మంజూరి కి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మరియు మండల అధ్యక్షుడు కోడె రమేష్ గ్రామ బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ యాదవ్, తోపాటు వార్డు సభ్యులు బాల్ రెడ్డి, మేడ భాస్కర్, గుర్రం రాజు గౌడ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వెల్గటూర్ మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన,

ఎండపల్లి,/వెల్గటూర్, ఏప్రిల్ 08, ప్రజా జ్యోతి , జగిత్యాల జిల్లా వెల్గటూర్,మండలంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. వెల్గటూర్ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రత్యక్షంగా ప్రణాళికల పనులను కలెక్టర్ పరిశీలించారు.మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమ్మరిపల్లి గ్రామంలోని ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాల పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించారు. అనంతరం స్తంభంపల్లి గ్రామంలో నిర్మాణ



దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ లను సందర్శించి, నర్సరీ లో పెంచుతున్న మొక్కల స్తితి గతులను,వాటి సంరక్షణ విధానాలను స్వయంగా పరిశీలించారు, అనంతరం వెల్గటూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న జన గణన పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా కార్యాలయంలో కొనసాగుతున్న జన గణన ప్రక్రియ పై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, జన గణన ప్రక్రియను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని,సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేసి లక్ష్యాలను,సాధించాలని ఆదేశించారు,.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఉపయోగ పడేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ,డి ఆర్ డి ఓ రఘువరన్,హౌసింగ్ పీడీ ప్రసాద్,తహశీల్దార్ శేఖర్,ఎంపిడిఓ,ఎంపీఓ,స్థానిక సర్పంచ్ స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు,

## 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు : కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్


పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ –09 ప్రజా జ్యోతి; వార్షిక ప్రణాళిక 2025–26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ , మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 16 లోపు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహక సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ,ఏప్రిల్,9:ప్రజాజ్యోతి వేములవాడ రూరల్ మండలం లోని ఎదురుగట్ల గ్రామ చెరు వులో గోదావరి జలాలు చేర డంతో గ్రామం పండుగ వాతావ రణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళ కళలాడుతుండగా, గంగమ్మ త ల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీనాయకులుమాట్లాడుతూఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూర దృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందనిపేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ కాంగ్రెస్పార్టీ సీనియర్
నాయకులు .సోయినేనీ కరుణాక ర్. గ్రామ సర్పంచ్ కడారి తిరుప తి సంధ్య. అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరీ నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు



# బాధితులకు అండగా కూసంపూడి

## – ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



**సత్తుపల్లి ఏప్రియల్09(ప్రజా జ్యోతి)** వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో జరిగిన ఘోర ట్రాక్టర్ ప్రమాదంపై సత్తుపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి,పలువురికి తీవ్ర గాయాలయ్యాయనే వార్త తెలిసిన వెంటనే ఆయన స్పందించారు. ప్రమాదంలో గాయపడి సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ స్వయంగా పరామర్శించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మేమంతా మీకు అండగా ఉన్నాం,అధైర్యపడవద్దు అని బాధితులకు భరోసా ఇచ్చారు.బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం తగిన ఏర్పాట్లు చేయాలని అక్కడి వైద్య సిబ్బందిని కోరారు. 2బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని మాట ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా,ఎక్కడ ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తానని అన్నారు. ఈ రోజు కందుకూరు కూలీల విషయంలో ఆయన చూపిన చొరవను స్థానిక ప్రజలు ,బాధితుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతును రాజు చేయడమే

# కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: ఏఎంసి దోమ



**సత్తుపల్లి ఏప్రియల్09(ప్రజా జ్యోతి)** రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కిష్టారం చెరుకుపల్లి, సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి అయ్యగారి పేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పండించిన గింజలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, బి గ్రేడ్ ధాన్యానికి 2369 మద్దతు ధర అందజేసి, నేరుగా రైతు అకౌంట్లోకి డబ్బులు జమ చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరగా డబ్బులు వస్తాయని దళారులను నమ్మి,కష్టపడి,ఆరుగాలం పండించిన పంటను వారి చేతిలో పెట్టి మీరు ఇబ్బందులు పడవద్దు అని, కచ్చితంగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆఖరి గింజ వరకు మీరు ప్రభుత్వానికి అమ్మాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, మాజీ డిసిసిబి డైరెక్టర్, సత్తుపల్లి సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్ జోనల్ గడ్డ శ్రీనివాసరావు, గాదె చెన్నారావు, నరుకుళ్ళ రాజేశ్వరి,శీలం నాగరాణి,చిలుకూరి మోహన్, అలవాల వేణు, దొడ్డా జనార్ధన్ రెడ్డి,జగదీష్, ఐకెపి సిబ్బంది విక్టర్ పాల్, బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి జగన్మోహన్రావు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తాం

## – మున్సిపల్ ఛైర్మన్ ధారావత్ మోహన్ నాయక్





**కల్లూరు ఏప్రియల్09(ప్రజా జ్యోతి )** అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తానని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ అన్నారు. కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో హనుమ, గనియా,చినియా తండా అంగన్వాడీ కేంద్రాలలో ఏ ఎల్ ఎం ఎస్ సి , విసిపిసికమిటీల ఏర్పాటు సందర్భంగా నిర్వహించినారు. ఈ సమావేశంలో మోహన్ నాయక్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు కన్వీనర్లుగా ఏ ఎల్ ఎం ఎస్ సి , విసిపిసి కమిటీలు ఏర్పాటు వలన లబ్ధిదారులకు సేవలు సులభతరం అవుతాయన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కౌన్సిలర్ పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ సపోర్టింగ్ కమిటీ పనిచేస్తుందని అన్నారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశా లత, ఏఎన్ఎం నిర్మల ,వార్డ్ ఆఫీసర్ సరోజిని, టీచర్లు కృప, లక్ష్మి, తల్లులు, ఆయా చిన్ని , ఆశా వర్కర్లు లక్ష్మి, జ్యోతి,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**చింతకాని ఏప్రిల్09ప్రజాజ్యోతి ప్రతినిధి** మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన వల్లంకొండ రామారావు- నాగమణి దంపతుల కుమారుడు లిమధు- పరిమళ్ ల వివాహం నాగులవంచ వంకాయలపాటి రామయ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై నూతన వధూవరులైన వల్లంకొండ మధు- పరిమళ్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరావు, నాయుడు సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుపల్లి భాస్కర్, మాజీ ఎంపిటిసి బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామక్రిష్ణ, టీడీపీ నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు, పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మొక్కజొన్న కొనుగోలులో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**చింతకాని ఏప్రిల్ 09ప్రజాజ్యోతి ప్రతినిధి:** మొక్కజొన్న కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని జిల్లా దీ=ూ రైతు సంఘం నాయకులు మంకెన రమేష్ విమర్శించారు.జిల్లా దీ=ూ పార్టీ పిలుపు మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మొక్కజొన్న రైతుల సమస్యల పై ధర్నా నిర్వహించారు.ప్రతి గ్రామంలో కల్లాలలోనే మొక్కజొన్న కొనుగోలు చేయాలని,ఎకరానికి 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేసి, 40-50 క్వింటాళ్ల కొనాలన్న డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ బాబ్జీ ప్రసాద్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు ,మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పోనుగోటి రత్నాకర్,గురజాల హనుమంతరావు, కోమట్ల గూడెం,తిర్లాపురం సర్పంచ్ లు కొండూరి పరిశుద్ధ రావు ,చాపలమడుగు వీరబాబు,రైతుబంధు గ్రామ అధ్యక్షులు మాజీ గడ్డం శ్రీనివాసరావు, నన్నక కోటయ్య , ఆకుల చంద్రయ్య, పిన్నెల్లి శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు నేరడ గ్రామ అధ్యక్షులు,చెవుల వెంకటప్రసాద్,నర్సింపురం అధ్యక్షులు నన్నక నర్సింహారావు, నన్నక గోవిందరావు నామవరం మాజీ సర్పంచ్, కొండలు,గాంధీనగర్ అధ్యక్షుడు కొండలు బసాపురం మాజీ సర్పంచ్ సోమా నాగేశ్వరావు,పలనీడి కొండలు,చింతకాని పిఎస్సీ మాజీ డైరెక్టర్ అంజయ్య ,చింతకాని మత్స్యకార సంఘం అధ్యక్షులు జలగబోయన కృష్ణ , రేపల్లెవాడ ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ , తిరుమలపురం ఉప సర్పంచ్ గోగుల నరసింహారావు, యువజన నాయకులు కోపూరి నవీన్, ఎస్.కె మేరా సాబ్ , ఆదినారాయణ, అల్లిక నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో మిస్టు ఈసీఈ విద్యార్థుల ఎక్స్ పో





**సత్తుపల్లి ఏప్రియల్09(ప్రజా జ్యోతి)** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ ఫైనల్ ఇయర్ ఈ.సీ.ఈ విభాగం నకు చెందిన విద్యార్థులు వివిధ రకాల ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో ఎక్స్ పో ఏర్పాటు చేసినారు. ఈ ప్రాజెక్టు ఎక్స్ పో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ఎక్స్పోలో మానవాళికి ఉపయోగపడే 10 వినూత్న ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. వాటిలో ముఖ్యంగా రెస్ప్రెపై , సి.ఎన్.ఎన్ ఉపయోగించి క్రాఫ్ డిసీస్ డిటెక్షన్ సిస్టం ప్రాజెక్టు ద్వారా రైతులకు పంటలలో వచ్చే వ్యాధులను గుర్తించే విధానాన్ని ప్రదర్శించి వివరించారు. అలాగే ఐ.ఓ.టి ఆధారిత స్మార్ట్ మెడిసిన్ డిస్పెన్సర్ ద్వారా రోగులకు ప్రతిరోజు సమయానికి మందులు అందే విధంగా రూపొందించిన ప్రాజెక్టు ఎక్స్ పో ప్రదర్శించారు. అదేవిధంగా మరో ప్రాజెక్ట్ ఎంబడేడ్ సిస్టం ఆధారిత బోర్వెల్ రిస్క్యూ సిస్టం విత్ లైవ్ కెమెరాను రూపొందించి బోర్వెల్ లో పడిన వారిని గుర్తించి రక్షించే సాంకేతికతను వివరించారు. ఈ ప్రాజెక్టులను వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తిలకించి ఈ ప్రాజెక్టు ఎక్స్ పో లను సృజనాత్మకతతో రూపొందించిన ఈసీఈ విద్యార్థులను ప్రశంసించారు. ఇలాంటి సృజనాత్మకతతో రూపొందించిన ప్రాజెక్టులు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని ,ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ , వైస్. ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్ , ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, ఈ.సీ.ఈ విభాగం నాకు చెందిన సీనియర్ ఆధ్యాపకులు బి. రవికుమార్,ఎస్కే. ఫైజుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధ నేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆవాస విద్యాలయాల తనిఖీలో లోపాలు బహిర్గతం

## – ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీకి కలెక్టర్ ఆదేశం









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09, ప్రజా జ్యోతి:** జిల్లాలోని ఆవాస విద్యాలయాల నిర్వహణలో ఉన్న లోపాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతకొత్తగూడెంలో సమగ్ర శిక్ష పరిధిలో నడుస్తున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర ఆవాస విద్యాలయంలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా కలెక్టర్ ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షించి వారి ప్రదర్శన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ స్థాయి పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు.స్టోర్రూమ్ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అనంతరం వంటశాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రత లోపాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది ఎక్కువగా కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ పాఠశాలలో వీధి బాలలు, రక్షిత బాలలు, డ్రాప్అవుట్ విద్యార్థులు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. అయితే పర్యవేక్షణలో స్పష్టమైన లోపాలు కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చైల్డ్ రైట్స్పై ఐడీఓసీ సమీక్ష సమావేశం

## – తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు: కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి

## – బాలల భద్రత, విద్య, ఆరోగ్యానికి సమగ్ర చర్యలు: కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రతపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా--శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్కు తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు కీలకమని పేర్కొంటూ, పోషకాహారం మరియు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజన్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరమని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాలసదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటూ, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీ నుంచి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని చెప్పారు. ఏప్రిల్ 23 తర్వాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్అవుట్లపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాల్లో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. మహిళా--శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్కు వివరించారు.బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ సభ్యులు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత లెనినా, ఖమ్మం జిల్లా అధికారిణి విజేతతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం... పట్టించుకోని అధికారులు

## రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? మిషన్ భగీరథ పైప్లైన్ పనుల నిర్లక్ష్యమా?

## – హెచ్చరికలు లేకుండా వదిలేసిన గొయ్యి... ప్రాణాలకు ముప్పు

## – పంచాయతీ కార్యాలయం ముందే ప్రమాదం... రోజూ రాకపోకల మధ్య నిర్లక్ష్యం



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 9,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఫోర్ లైన్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ కాలంలో తాగునీటి అవసరాల కోసం మిషన్ భగీరథ నీళ్ల కోసం రోడ్డు ఇరువైపులా పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం రోడ్డు విస్తరణలో భాగంగా ఆ పైప్లైన్ రోడ్డుకు అడ్డు రావడంతో మెస్ తొలగించి పైపులైన్ను వెనక్కి మార్చారు.ఈ ప్రక్రియలో పైపులైన్ను సుమారు నాలుగు అడుగుల లోతులోకి మార్చినప్పటికీ, ఏర్పడిన గొయ్యిని పూడ్చకుండా అలాగే వదిలేయడం జరిగింది. రోడ్డుకు సుమారు 23 నుంచి 24 అడుగుల దూరంలో, గ్రామ పంచాయతీ కార్యాలయం ముందే ఈ గొయ్యి ఉండటం ప్రమాదకరంగా మారింది.వారం రోజులు గడిచినా ఎలాంటి హెచ్చరిక బోర్డులు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా కనిపిస్తోంది. రాత్రి సమయంలో ప్రయాణించే వారు తెలియక ఆ గొయ్యిలో పడే అవకాశం ఉంది. అలాగే పశువులు, మూగజీవులు కూడా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది.గ్రామపంచాయతీ కార్యాలయం ముందే ఈ గొయ్యి ఉండి రోజూ అనేక మంది రాకపోకలు సాగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి దారి తీసింది.ఇక రోడ్డు పనులు కొనసాగుతున్నప్పటికీ దుమ్ము, ధూళి విపరీతంగా ఎగిసిపడుతూ రోడ్డు పక్కన నివసించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నీటి చల్లింపు తగినంతగా లేకపోవడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పూర్తయ్యే వరకు తరచుగా నీటి చల్లింపు పెంచాలని, దుమ్ము నియంత్రణకు కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ పరిస్థితిపై గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? లేక మిషన్ భగీరథ పైప్లైన్ పనుల నిర్లక్ష్యమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి గొయ్యిని పూడ్చి, భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు దుమ్ము నియంత్రణ చర్యలు కూడా చేపట్టాలని మండల అధికారులు, ఉన్నతాధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బేటి బచావో–బేటి పడావో కింద కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం

ప్రజా జ్యోతి, సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 9:
జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావో–బేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో–బేటి పడావో పథకం కింద గురువారంసంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్దిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం






చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావో–బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణలతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి లలితా కుమారి మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

### 22 వార్డులలో ఘనంగా నిర్వహణ
### ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్, కమిషనర్ అంజయ్య

పరకాల, ఏప్రిల్ 02,(ప్రజా జ్యోతి):
ప్రత్యేక కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల







మేరకు గురువారం వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కమిషనర్ అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి అర్హుడికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### దళిత ప్రజా సంఘాల నాయకులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి:
అంబేద్కర్ ఎస్ సి కమ్యూనిటీ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని,



అలాగే ప్రతి భవనానికి ఒక ఇంచార్జిని నియమించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు వావిలాల సాంబశివరావు. వావిలాల స్వామి. కొండగోర్ల రాజేష్. లు కోరారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ శుక్రవారం దళిత ఐక్య సంఘాల ఆధ్వర్యంలో సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతి మండలంలో అంబేద్కర్ భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి పనులు ప్రారంభించినప్పటికీ, దాదాపు ఐదు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ అవి పూర్తి కాలేదని స్థానిక ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవనాల్లో ఒక గ్రంథాలయం ఒక సమావేశ హాల్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ భవనాలు అంబేద్కర్ రాజ్యాంగం, ఆయన ఆశయాలు, దేశ న్యాయ వ్యవస్థ గురించి ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం స్థానిక మంత్రి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చొరవ తీసుకుని ఈ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ప్రతి భవనానికి ఒక ఇంచార్జిని నియమించాలని ఎం జె ఎస్ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఎం జె ఎస్ .ములుగు జిల్లా ఇంచార్జి వి. సాంబశివన్, కొండగొర్ల రాజేష్ (మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షుడు), ఎమ్మార్పీఎస్. రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జాషువా, అలాగే ప్రజా కుల సంఘాల నాయకులు లక్ష్మికాంత్, పరికి ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ ఆర్ నిధులపై కలెక్టర్ కు ఎమ్మెల్యే గూడెం ఫిర్యాదు

ప్రజా జ్యోతి
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 9:
ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజక వర్గ పరిధిలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనుల కోసం కేటాయించాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పచ్చటి పొలాలు.. మూడు పంటలు పండే భూములు.. స్వచ్ఛమైన గాలి.. అందమైన తమ పల్లెల పరిధిలో అభివృద్ధి కోసం నూతన పరిశ్రమలు ఏర్పాటు అయితే తమ గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్న కొంగత్త ఆశలతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు 70వ దశకంలో పరిశ్రమల ఏర్పాటునకు స్వాగతం పలికారు అన్నారు. పటాన్చెరు నియోజక వర్గ పరిధిలోని ఇస్నాపూర్, పాశమైలారం, పటాన్చెరు, జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం, కాజీపల్లి, కిష్టాయపల్లి, బొల్లారం, గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల, అమీన్పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్, గండి గూడెం, దయరా గ్రామాల పరిధిలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా బల్క్ డ్రగ్స్ పరిశ్రమలతో పాటు కెమికల్స్, మెడిసిన్స్, పెస్టిసైడ్స్ కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు సైతం జస్టిస్ మిగతా కమిషన్ ఏర్పాటు చేసి.. ప్రత్యేక నివేదిక తప్పించుకుంది. అప్పటి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రంగరాజన్ సైతం స్వయంగా నియోజకవర్గంలో పర్యటించి కాలుష్య పరిస్థితులను తెలుసు కున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2016లో చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ కాలుష్య నివారణ అంశంపై కీలక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాలుష్యం మూలంగా వ్యాధులకు గురవుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు.. ఇస్నాపూర్ పెద్ద చెరువు, గండిగూడెం, ఆసాని కుంట, కిష్టారెడ్డిపేట చెరువుల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంట్ సైతం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బల్క్ డ్రగ్స్ పరిశ్రమలు ప్రతి సంవత్సరం తమ లాభాల్లో 0.5 శాతం డబ్బులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక అకౌంట్లో జమ చేసి.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణకు ఆదేశాలు సైతం జారీ చేసిందన్నారు. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలు అందిస్తున్న సిఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని వివరించారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న అంశంతో ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో.. స్థానిక నిధులు స్థానికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు కాలుష్య జలాలు.. విష వాయువులతో జీవనం కొనసాగిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు పరిశ్రమలు అందిస్తున్న సిఎస్ఆర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తు న్నామన్నారు. గత రెండున్నర సంవత్సరా లుగా సిఎస్ఆర్ నిధులు లేకపోవడం మూలంగా అభివృద్ధి కుంటూ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరు నియోజకవర్గం నుండి చెల్లిస్తున్న సిఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు పెట్టాలని లేని పక్షంలో ప్రజల నిరసనను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ఇస్తే.. పోలీస్ ఉద్యోగం ఇప్పిస్తా..

### వివాహితను ట్రాప్ చేసిన యూట్యూబ్ ఛానల్ సిఇఓ.. న్యాయం చేయాలని పిల్లలతో భర్త వేడుకోలు

పరకాల, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):
తాను పేరున్న జర్నలిస్టును, పెద్ద పెద్ద అధికారులతో మంచి సంబంధాలు ఉన్నవని ఓ వివాహితకు మాయ మాటలు చెప్పి పోలీసు ఉద్యోగం ఇప్పిస్తానని ట్రాప్ లో పడేశాడు ఓ యూట్యూబ్ ఛానల్ సిఇఓ. పరకాలలో వెలుగులోకి వచ్చింది. ఓ వివాహిత కుటుంబానితో ఉన్న దూరపు బంధుత్వాన్ని ఆసరాగా చేసుకుని సదరు జర్నలిస్ట్ ఆ మహిళతో చనువు ఏర్పర్చుకొని ఉద్యోగం ఇప్పించే పేరిట ఆరు తులాల బంగారాన్ని కూడా కాజేశాడు. బంగారంతో వివాహిత ఇంట్లో నుంచి వెళ్లిపో






వడంతో తన ఇద్దరు పిల్లలతో భర్త,తల్లి దండ్రులతో కలిసి గురువారం పరకాల ప్రెస్ క్లబ్ కు వచ్చి గోడు వెళ్ళబోసు కున్నారు. విలేకరులకు తెలిపిన ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురంకు చెందిన నయీమ్ పాషా పరకాలలో యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ గా పని చేస్తూ హన్మకొండ జిల్లా కమలాపురంకు చెందిన ఎండి మసూద్ కుటుంబానితో పరిచయం ఏర్పర్చుకున్నాడు. ఈ క్రమంలో మసూద్ భార్యకు పోలీస్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి చనువు పెంచుకున్నాడు. తన భార్యకు మాయ మాటలు చెప్పి ఉద్యోగం పేరిట ఆరు తులాల బంగారాన్ని కాజేశాడని వివాహిత భర్త మసూద్ తెలిపాడు. కొద్ది రోజుల క్రితం ఇంట్లో చెప్పకుండా తన భార్య వెళ్ళిపోయిందని, దీనికి జర్నలిస్ట్ నయీమ్ పాషా కారణమని చెప్పాడు. జర్నలిస్ట్ ముసుగులో తన కుటుంబానికి ద్రోహం చేసిన నయీమ్ పాషా నుంచి తమకు న్యాయం చేయాలని, ఈ విషయమై పోలీసులను ఆశ్రయించనున్నట్లు మసూద్ తో పాటు ఆయన తండ్రి రాజ్ మహ్మద్ విలేకరులకు తెలిపారు.

## వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

మొదటిపేజీ తరువాయి..

తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒఓలుకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

# భావితరాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలని ప్రధాని మోదీ కోరారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల ఎంపీలు హాజరు కావాలని మోదీ విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు ఆమోదానికి ఏకాభిప్రాయ సాధన కోసం -- కృషిచేయాలంటూ అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మార్పులు భారతదేశవ్యాప్తంగా ఉన్న మహిళల ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయని, వీటిని కేవలం శాసనపరమైన ప్రక్రియ అని పిలవడం తక్కువ చేసి చెప్పడమే అవుతుందని అన్నారు. అంతేకాకుండా, ఇది భారతదేశ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ధృవీకరణ అని ఆయన అన్నారు. భారతదేశ జనాభాలో సగం మంది మహిళలేనని, దేశ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ, వారి సాధికారత కోసం నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందించడం వల్ల ఆర్థిక, సామాజిక జీవితంలో మహిళల భాగస్వామ్యానికి పునాదులు మరింత బలపడ్డాయని ఆయన అన్నారు.

### పొంగులేటి కాదు..
# పొగరులేటి



మొదటిపేజీ తరువాయి..

బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని

మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు.

# శాశ్వత శాంతి ఒప్పందం!?

మొదటిపేజీ తరువాయి..

కొనసాగాలన్న టెహ్రాన్ డిమాండ్, ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాల భవిష్యత్తుపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. తాత్కాలిక కాల్పుల విరమణను శాశ్వత శాంతి ఒప్పందంగా మార్చేందుకు చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాక్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఇందుకోసం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. శాంతి చర్చలకు మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే సౌదీ అరేబియా, కెనడా, కువైట్ విదేశాంగ మంత్రులతో సంప్రదింపులు జరిపారు.అయితే, భేటీ దృష్ట్యా ఇస్లామాబాద్ నగరమంతా పాక్ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసిన అధికారులు గురువారం, శుక్రవారం రెండ్రోజులు పాటు స్థానికంగా సెలవులు ప్రకటించారు. ఇప్పటికే 30 మంది సభ్యులతో కూడిన అమెరికా భద్రతా బృందాలు ఇస్లామాబాద్‌కు చేరుకొని ఏర్పాట్లను సమీక్షించాయి. అటు ఈ భేటీ కోసం ప్రపంచదేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ చర్చలు సఫలమైతే పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుంది.అసలైన ఒప్పందం అమలు చేసే వరకూ అమెరికా సైన్యం ఇరాన్ సరిహద్దుల్లోనే ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967